ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 06-05- 2026 | సంపుటి: 17, సంచిక: 34, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## ఏరోస్పేస్ దిగ్గజాలకు వ్యూహాత్మక
# భాగస్వామిగా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి...

10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న 'ఐటీపీ ఏరో - ఇండియా' మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ కు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఆనతికాలంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌లలో ఒకటిగా తెలంగాణను నిలిపామన్నారు. వరుసగా అయిదేళ్లు కేంద్రం నుంచి 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం రాష్ట్రంలోని పటిష్ఠమైన ఎకో సిస్టమ్‌కు నిదర్శనమన్నారు. బోయింగ్, జీఈ ఏవియేషన్, సాఫ్రాన్, లాక్‌హీడ్ మార్టిన్, టాటా వంటి గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలు ఇప్పటికే మన దగ్గర కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. తాజాగా... ఈ జాబితాలో స్పెయిన్ దిగ్గజ సంస్థ 'ఐటీపీ ఏరో' కూడా చేరడంతో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమవుతుందన్నారు. సంప్రదాయ తయారీ రంగంతో పాటు డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లాంటి నెక్ట్స్ జనరేషన్ టెక్నాలజీస్ లోనూ రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. అందుకు అవసరమైన... మౌలిక సదుపాయాల కల్పన, ఎకోసిస్టమ్ అభివృద్ధి, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ తయారీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విమాన ఇంజిన్ల తయారీలో వినియోగించే అత్యంత కీలకమైన విడిభాగాలు ఈ 'ఐటీపీ ఏరో – ఇండియా' నూతన మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌లో ఉత్పత్తి అవుతాయన్నారు. వచ్చే ఏడాది నాటికి ఇక్కడ కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయన్నారు. ప్రిసిషన్ ఇంజినీరింగ్, అడ్వాన్స్ మ్యానుఫ్యాక్చరింగ్, క్వాలిటీ కంట్రోల్ తదితర విభాగాల్లో ప్రాథమికంగా 350 మంది నిపుణులకు (హై స్కిల్డ్) ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 600కు పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐటీపీ గ్రూప్ సీఈవో ఈవా అజూలే, ఎండీ కార్లోస్ అల్జోలా, వైస్ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) వాలెంటిస్ గొరోనో, ఐటీపీ ఇండియా ఎండీ సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

**రెండు భారీ జీసీసీలను ఏర్పాటు చేయనున్న బీఏఎస్ ఎఫ్:**

రసాయనాల తయారీలో ప్రపంచంలోని అతి పెద్ద సంస్థల్లో ఒకటైన బీఏఎస్ ఎఫ్ హైదరాబాద్ లో రెండు జీసీసీ లను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది.

గ్లోబల్ డిజిటల్ హబ్, గ్లోబల్ సర్వీసెస్ హబ్ ల పేరుతో నెలకొల్పే ఈ రెండు జీసీసీ లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి అంగీకార పత్రం సమర్పించింది. మంగళవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జర్మన్ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ ల సమక్షంలో బీఏఎస్ ఎఫ్ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు టోబియాస్ డ్రాట్ తెలంగాణ లైఫ్‌సైన్సెస్ సీఈఓ సర్వేశ్ సింగ్ కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేసారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఏడాది 100 జీసీసీల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. వీటి ద్వారా లక్ష మంది ఐటి నిపుణులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు.

హైదరాబాద్ కేవలం కార్యాలయాల కేంద్రంగా మాత్రమే కాకుండా, ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ రంగాల్లో ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేస్తున్నట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఇందులో భాగంగా కృత్రిమ మేథస్సు ఆధారిత కేంద్రం ఐకామ్ , యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, 200 ఎకరాల్లో ఏఐ సిటీ, క్వాంటమ్ హబ్, జీవ విజ్ఞాన పరిశోధన సంస్థ '1 బయోల్యాబ్' లను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు.

"160 సంవత్సరాల చరిత్ర కలిగిన బీఏఎస్ ఎఫ్ ప్రపంచవ్యాప్తంగా 200కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 234 కర్మాగారాలు, 1,08,000 మంది ఉద్యోగులతో పనిచేస్తున్న ఈ సంస్థ వార్షిక ఆదాయం దాదాపు 5 లక్షల కోట్ల రూపాయలు (60 బిలియన్ డాలర్లు).

ప్రపంచంలోని పలు నగరాలతో పోటీ పడి హైదరాబాద్ ఈ ప్రతిష్ఠాత్మక అవకాశాన్ని దక్కించుకోవడం రాష్ట్రానికి దక్కిన గౌరవం. ఎన్విడియా, మైక్రోసాఫ్ట్, గూగుల్, వాన్‌గార్డ్, ఎలీ లిల్లీ, మారియట్ ఇంటర్నేషనల్ లాంటి దిగ్గజ సంస్థలు ఇక్కడ జీసీసీలు ఏర్పాటు చేసి హైదరాబాద్ నగరానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయ"ని శ్రీధర్ బాబు తెలిపారు. కార్యక్రమంలో BASF ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలెగ్జాండర్ గెర్డింగ్, గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు టోబియాస్ డ్రాట్ , తెలంగాణా ప్రభుత్వ ఐటి అడ్వయిజర్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజీనామా చెయ్యను!

మొదటి పేజీ తరువాయి...

టీఎంసీ మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి లెక్కింపు ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా నెమ్మదిగా నిర్వహించారని విమర్శించారు. ఎస్ఐఆర్ పేరుతో లక్షలాది ఓటర్ల పేర్లు తొలగించారని, కోర్టు జోక్యంతో కొంతమందిని తిరిగి చేర్చినట్లు తెలిపారు. ఫలితాల అనంతరం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్ తదితర నేతలు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారని వెల్లడించారు. ఇకపై 'ఇండియా' కూటమిని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల అనంతర హింసపై స్పందిస్తూ, ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు 10 మంది సభ్యులతో నిజనిర్ధరణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 2021 ఎన్నికల తర్వాత హింస జరిగిందన్న ఆరోపణలను ఆమె మరోసారి ఖండించారు.

# అర్హతే ప్రామాణికం

మొదటి పేజీ తరువాయి...

ఇబ్బందులను తాము 'భూ భారతి' ద్వారా తొలగిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా సాదాబైనామా దరఖాస్తులను అర్హత మేరకు రాబోయే 35 రోజుల్లో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అయితే, సాదాబైనామా పేరుతో ప్రభుత్వ భూములను కాజేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, అటువంటి దరఖాస్తులను తిరస్కరిస్తామని గట్టిగా హెచ్చరించారు.

**– ప్రజల ముంగిటకే పాలన**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు, మహిళలు, నిరుద్యోగ యువత పక్షాన ప్రభుత్వం నిలబడుతుందని మంత్రి పునరుద్ఘాటించారు.

ఇప్పటి వరకు నిర్వహించిన 7 క్లస్టర్ల పరిధిలో వచ్చిన పది వేల దరఖాస్తులలో 5 వేల వరకు ఇందిరమ్మ ఇళ్ల కోసమే రావడం ప్రజల అవసరాన్ని సూచిస్తోందని, వీటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ల తొలగింపు, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ , వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మే 7న చెన్నైలో విజయ్ ప్రమాణం

మొదటి పేజీ తరువాయి...

ప్రస్తుతం కాంగ్రెస్, పీఎంకే, లెఫ్ట్ పార్టీలు, వీసీకే మద్దతుపై చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ పార్టీల మద్దతు లభిస్తే విజయ్ సునాయాసంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ విషయంలో ఇప్పటి వరకు అధికారిక ప్రకటన వెలువడకపోవడం ఉత్కంఠను పెంచుతోంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను పూర్తిగా తలకిందులు చేస్తూ టీవీకే పార్టీ సాధించిన విజయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాజకీయంగా కొత్త పార్టీగా ఉన్నప్పటికీ, ప్రజలలో పెరిగిన వ్యతిరేక భావాలను, మార్పు కోరికను విజయ్ సమర్థంగా వినియోగించుకున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రెండు నియోజకవర్గాల్లో పోటీ చేసిన విజయ్ రెండింటిలోనూ ఘన విజయం సాధించడం ఆయన వ్యక్తిగత ప్రజాదరణను స్పష్టం చేస్తోంది.

టీవీకే ఎదుగుదలతో దశాబ్దాలుగా తమిళనాడు రాజకీయాలను ప్రభావితం చేసిన ద్రావిడ మున్నేత్ర కజగం (డీఎంకే), ఆల్ ఇండియా అన్నా ద్రావిడ మున్నేత్ర కజగం (అన్నాడీఎంకే) పార్టీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ముఖ్యంగా ప్రస్తుత సీఎం ఎం.కె స్టాలిన్ తన సాంప్రదాయ బలమైన కోటలోనే పరాజయం పాలవడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. సంక్షేమ పథకాలపై ఆధారపడి గెలుస్తామన్న డీఎంకే అంచనాలు తారుమారయ్యాయి. సామాజిక, రాజకీయ మార్పులపై దృష్టి పెట్టిన విజయ్ ప్రచారం యువతను, మధ్యతరగతి వర్గాలను ఆకట్టుకుంది. పారదర్శక పాలన, అవినీతి నిర్మూలన, ఉద్యోగ అవకాశాల పెంపు వంటి హామీలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. అదే సమయంలో సంప్రదాయ ద్రవిడ రాజకీయాలకు భిన్నంగా కొత్త రాజకీయ సంస్కృతి తీసుకురావాలన్న విజయ్ ప్రయత్నం ఓటర్లను ప్రభావితం చేసినట్లు తెలుస్తోంది. మొత్తానికి, సినీ రంగం నుంచి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టిన విజయ్ కేవలం రెండు సంవత్సరాల్లోనే సింగిల్ లార్జెస్ట్ పార్టీని నిర్మించడం ద్వారా చరిత్ర సృష్టించారు. ఇప్పుడు సీఎం పదవిని చేపట్టే దశకు చేరుకోవడం తమిళనాడు రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లుగా భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వం రాష్ట్ర రాజకీయ దిశను ఎలా మలుస్తుందో అన్నదానిపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## రైతులకు అండగా
# ప్రజా ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

యాసంగి రబీ 2025 – 26 సీజన్ కు జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున ప్యాడి వచ్చిందని అందరం కలిసి సమన్వయంతో సహకారంతో ముందుకెళ్లాలని సూచించారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎం ఆర్ఓ,డి టి, సీఈఓ లు చర్యలు తీసుకోవాలని వారికి కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని అన్నారు.

ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నందున హమాలీల కొరత ఉన్నదని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల వల్ల కొన్ని అడ్డంకులు ఉన్న కానీ మిల్లుల వద్ద ధాన్యం అన్లోడింగ్ తొందరగా చేయాలని అన్నారు.

ఈ సమీక్ష సమావేశానికి వచ్చిన మిల్లర్స్, రైతు నాయకులు, ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాల అందరి సమస్యలు జిల్లా మంత్రిగా నాకు తెలుసు నిత్యం జిల్లాలో అందుబాటులో ఉంటూ ఈ సీజన్ కొనుగోలు పూర్తి అయ్యేవరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.మొక్కజొన్న రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్ల ఆర్థిక భారం భరిస్తుందని అన్నారు. రైతులకు అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉంటారని తెలిపారు. నిబంధన మేరకు ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు పనిచేసి కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లుల వద్దకు ధాన్యం వెనువెంటనే తరలించాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు, ఉన్నత అధికారులకు తెలియజేయాలని సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఉన్నతాధికారులు స్పందించాలని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూగత సంవత్సర సమస్యలను అనుభవంగా తీసుకుని ఈ సంవత్సరం విజయవంతంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెహికల్ ట్రాకింగ్ మరియు ఇతర నూతన నిబంధనల వల్ల ఈ సంవత్సరం కొనుగోళ్లు కాస్త ఆలస్యం అయినది అన్నారు.

అదేవిధంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం మిల్లులకు తరలించాలని అన్నారు. కేటాయించిన అధికారులు నిత్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ సకాలంలో కొనుగోలు పూర్తి చేయాలని అన్నారు. రైతు సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజగిత్యాల జిల్లాలో దాదాపు 440 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గ స్థాయి ఐకెపి, పిఎఎస్ సి, డి సి ఎం ఎస్, ఎం ఈ పి ఎం ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోళ్లలో జాప్యంకు గల కారణాలను నిర్వాహకులను కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గన్నీల కొరత లేదని, ప్రస్తుతానికి 60 వేల కృపాసిటీ స్టోరేజ్ ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చేనేత కార్మికులకు సంబంధించిన 38 గోడౌన్లను ఇవ్వాలని సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు. జిల్లాలో హమలీల కొరత లారీ ట్రాన్స్పోర్ట్ కొరత ఉందని దృష్టికి వచ్చిందని అన్నారు. లారీల కొరత ఉన్నట్లయితే అందుబాటులో ఉన్న ట్రాక్టర్స్ ను ఉపయోగించుకోవాలని అన్నారు. అమాలీల కొరత ఉంటే ఉపాధి కూలీలను వినియోగించుకోవాలని తెలిపారు. మిల్లుల వద్ద ప్రాబ్లమ్స్ ఉంటే వేరే మిల్లులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వేగవంతంగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని తగిన ముందస్తు ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలని అన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ యాసంగి (రబీ) 2025 –26 వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు వివరించడం జరిగింది. అనంతరం రైస్ మిల్లుల యజమానులు, ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు, సీఈవో లు,డీటి లు, ఎపిఎం లు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తీరును, కొనుగోలు జరుగుతున్న తీరును స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) బి. ఎస్ లత, డీఎం జితేందర్ రెడ్డి, డీఎం జితేంద్ర ప్రసాద్, సంబంధిత శాఖ జిల్లా స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, రెవెన్యూ, పోలీస్, ట్రాన్స్పోర్ట్ అధికారులు, రైస్ మిల్లుల యజమానులు, ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు, రైతు నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సిఈఓ లు, డీటీ లు, ఏపిఎం లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బాగుపడాలంటే
# ఏకైక మార్గం



సిద్దిపేట, మే 05: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఆయన చేస్తున్న పనులకు ఎక్కడ పొంతన లేదని ప్రజలు చెప్పుకొని పరిస్థితి వచ్చిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఎన్ని శాపనార్థాలు పెట్టినా వేస్ట్ అని.. మళ్ళీ ఎన్నికలు వచ్చినప్పుడు ఓడిస్తే తప్ప మనకు మన: శాంతి లేదని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బీజేపీ నేతల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. రిటైర్ ఉద్యోగులకు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద నగదు చెల్లించకపోవడంతో కోర్టు జోక్యం చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేసే పరిస్థితి వచ్చిందంటే.. ప్రభుత్వాన్ని ఎట్లా నడుపుతున్నారో వాళ్లకే తెలియాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చిన్న పనులు చేసుకునే కాంట్రాక్టర్లకు బిల్లులు అందక గతంలోనే కాదు.. నేడు కూడా వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఎంపీ ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీ కొట్టించుకునే పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగుపడాలంటే ఏకైక మార్గం బీజేపీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు.పశ్చిమ బెంగాల్‌లో అరాచకం, దుర్మార్గాలు జరిగినా.. ఇది నా జాగీరు అని అహంకారంగా పాలించిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీని ప్రజలు ఓడించారని ఎంపీ ఈటల తెలిపారు. తమిళనాడులో స్టాలిన్ మీద ఒక సామాన్యుడు గెలిచాడంటే డీఎంకే ప్రభుత్వంపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమైందన్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలని తాను కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. కుటుంబ రాజకీయాలు నడిపేవారు.. ఈ రాష్ట్రానికి తామే ఓనర్లమనే పద్ధతిలో అన్ని వాళ్లే చేసుకునే వారికి, లక్షల కోట్ల రూపాయలు స్కాంలు చేసి డబ్బులు సంపాదించి.. వాటితో ఎన్నికల్లో గెలవాలని కుట్ర చేసే వారికి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అత్యుత్తమ ఉదాహరణ అని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు.. చిన్న విషయం కాదన్నారు.దీనిపై లోతుగా ఆలోచించాల్సిన విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఎంత అప్రమత్తంగా, ఎంత షార్ప్‌గా ఉన్నారో ఈ ఫలితాలను బట్టి మనకు అర్థమవుతుందని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు.

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ
# ఎందుకు ఆలస్యం అవుతుందో చెప్పాలి




హైదరాబాద్, మే 05: కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలని తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మే 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని.. ఆ లోపు దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సీబీఐ దర్యాప్తుపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి అనే ఫీలింగే రావటం లేదని చెప్పారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. అలాగే రూ. వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ అవినీతిపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు ఆరోపణలు చేశారని.. అలాగే సీబీఐ విచారణను కోరారని గుర్తు చేశారు.

ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టి 8 నెలల క్రితం ఈ కేసును సీబీఐకు బదిలీ చేశామని పేర్కొన్నారు. బండి సంజయ్.. చేతిలోని తుపాకీ కాల్చకుండా కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే లాభం ఏమిటి? అంటూ టీపీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ లోపాయికారీ ఒప్పందంలో ఉండి ఈ దర్యాప్తునకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు లేకుండానే బీజేపీకి ఓట్లు పడ్డాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎంపీ సీట్లకి కృతజ్ఞతగా 8 నెలలుగా జరగాల్సిన సీబీఐ దర్యాప్తును అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ కేసు విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందో కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. రైతుల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ గతంలో అన్న మాటలు ప్రజలు మర్చిపోలేదన్నారు. రైతులు, పేద ప్రజలకు లాభం చేసిన ప్రభుత్వం తమదే అని చెప్పారు. ధాన్యం కొనుగోలు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. పంటల దిగుబడులు కూడా పెరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా రైతులకి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలతో కాంగ్రెస్ ముందుకు పోతుందన్నారు.

**ఓట్ల చోరీ వల్లే బీజేపీ గెలిచింది..**

బెంగాల్‌లో బీజేపీకి అనుకూల పరిస్థితులు లేవన్నారు. అక్కడ బీజేపీ గెలిచిందంటే.. అది ఓట్ల చోరీ వల్ల మాత్రమే అని టీపీసీసీ చీఫ్ కుండబద్దలు కొట్టారు. బెంగాల్‌లో ఓటు చోరీ జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి జరగొచ్చు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు కాపాడుకోవాలంటూ తెలంగాణ పౌరులకు ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అయినా తెలంగాణలో అలాంటి ఆటలు సాగవు అని పేర్కొన్నారు. సర్ పేరిట ఓట్లు దొంగలించడం హేయమైనచర్యగా ఆయన అభివర్ణించారు.



## కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్‌కు లేదా

### - బండి సంజయ్

కరీంనగర్, మే 5: సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపై రేవంత్ మళ్లీ వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. 'కేసీఆర్‌తో బేరం కుదరలేదా. ఢిల్లీకి మూటలు సరిగా ముట్టడం లేదా. అన్ని కేసులను సీబీఐకి ఎందుకు అప్పగిస్తారు' అంటూ మండిపడ్డారు. రైతులు ఏడుస్తున్నారని.. వారి విషయంలో ప్రభుత్వానికి మానవత్వం లేదని కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. ఎంతమంది చనిపోతే రేవంత్ రెడ్డి కళ్లు చల్లబడతాయంటూ వ్యాఖ్యానించారు. కొనుగోళ్లు వెంటనే జరపాలని.. కోత పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ప్రధాని మోదీ వస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవన్నారు. మోదీని చూసి రేవంత్ రెడ్డి భయపడుతున్నారంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 06-05- 2026 | సంపుటి: 17, సంచిక: 34, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## ముఖ్యమంత్రికి రైతు కమిషన్

# నివేదిక సమర్పణ

## పంట మార్పిడిపై రైతుల్లో అవగాహన పెంపుపై దృష్టి

**లాభదాయక వ్యవసాయ విధానాలపై సమగ్ర చర్చ అవసరం**

**శాసనసభలో ప్రత్యేక చర్చ నిర్వహణకు నిర్ణయం**

**లోతైన అధ్యయనం చేసి సూచనలు ఇవ్వాలని కమిషన్‌కు ఆదేశాలు**

**జూబ్లీ హిల్స్‌లో జరిగిన కీలక సమావేశం**



హైదరాబాద్, మే 5 (ప్రజాకలం) : రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి పంట మార్పిడి విధానాలపై కీలక చర్యలు ప్రారంభమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ ముఖ్యమంత్రికి సమగ్ర నివేదికను సమర్పించింది. కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి నేతృత్వంలో సభ్యులు జూబ్లీ హిల్స్‌లో జరిగిన సమావేశంలో ఈ నివేదికను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పంట మార్పిడి విధానాలపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. పంటల మార్పిడి ద్వారా భూమి సారాన్ని కాపాడటంతో పాటు దిగుబడులు పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రైతులకు లాభదాయకంగా ఉండే వ్యవసాయ పద్ధతులపై ప్రభుత్వం సమగ్ర స్థాయిలో చర్చ జరపాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. పంట మార్పిడి అంశాన్ని శాసనసభలో ప్రత్యేకంగా చర్చకు తీసుకువచ్చి, అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించనున్నట్లు తెలిపారు. శాస్త్రీయ విధానాలు, ఆధునిక సాంకేతికతలను వ్యవసాయంలో ప్రవేశపెట్టడం ద్వారా రైతుల ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. అదే విధంగా, పంట మార్పిడి విధానాలపై మరింత లోతైన అధ్యయనం చేసి, ప్రాయోగికంగా అమలు చేయగల సూచనలు ఇవ్వాలని కమిషన్‌ను ఆదేశించారు. ప్రాంతానుసారంగా పంటల ఎంపిక, నీటి వినియోగం, మార్కెట్ అవకాశాలను పరిగణనలోకి తీసుకుని కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

ఈ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి, కమిషన్ సభ్యులు రాములు నాయక్, సునీల్, రాంగోపాల్ రెడ్డి, జి. గంగాధర్, కేవీ నర్సింహా రెడ్డి, సీహెచ్ వెంకన్న యాదవ్, ఎం. భవాని పాల్గొన్నారు.



## ఏరోస్పేస్ దిగ్గజాలకు వ్యూహాత్మక

# భాగస్వామిగా తెలంగాణ

**డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లోనూ గ్లోబల్ లీడర్ గా నిలుపుతాం**

**ఎకోసిస్టమ్, ఇన్నోవేషన్, ఆర్అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్‌ఫోర్స్ పై ప్రత్యేక దృష్టి**

**'ఐటీపీ ఏరో - ఇండియా' మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ భూమి పూజలో మంత్రి శ్రీధర్ బాబు**




హైదరాబాద్, మే 5 (ప్రజాకలం) : అంతర్జాతీయ ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రాన్ని కేవలం విడిభాగాల తయారీకే పరిమితం చేయకుండా.... గ్లోబల్ ఏరోస్పేస్ ఆర్ అండ్ డీ హబ్‌గా మార్చేందుకు అవసరమైన 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ హార్డ్ వేర్ పార్క్ (ఫేజ్ – 3) లో రూ.453 కోట్ల పెట్టుబడితో

తరువాయి 2వ పేజీలో...

# అర్హతే ప్రామాణికం





## మూడు నెలల్లో పరిష్కారం!

**ప్రజా దర్బార్ వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభయం**

**సాదాబైనామాలకు 35 రోజుల్లోనే మోక్షం.. అక్రమాలకు తావులేదు**

పాలేరు మే 05(ప్రజా కలం న్యూస్ ) ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుకు మూడు నెలల్లోపు పరిష్కారం చూపుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన పాల్గొని, బాధితుల నుంచి స్వయంగా విన్నపాలను స్వీకరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ తెచ్చిన తంటాలతో రైతులు పడుతున్న

తరువాయి 2వ పేజీలో...

## రాజీనామా

# చెయ్యను!



## భాజపాతో కాదు.. ఎన్నికల సంఘంతో పోరాడామన్న మమత

**ఓటమి ప్రజాతీర్పు కాదు.. కుట్ర ఫలితమని ఆరోపణ**

**ఈవీఎంలు, లెక్కింపులో భారీ అవకతవకలంటూ విమర్శలు**

**ప్రతిపక్ష నేతల నుంచి సంఘీభావం తెలిపినట్లు వెల్లడి**

**'ఇండియా' కూటమి బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం**

కోల్‌కతా, మే 05: పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేసిన ఆమె, ఈ ఎన్నికల్లో తాము భాజపాతో కాదు.. ఎన్నికల సంఘంతోనే పోరాడామని ఆరోపించారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి ఎన్నికలను ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు. ఈ ఓటమి ప్రజాతీర్పు వల్ల కాదని, పూర్వ ప్రణాళికతో చేసిన కుట్ర ఫలితమని ఆమె ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజాస్వామ్య హక్కులు కాలరాయబడ్డాయని, ఈవీఎంలను తారుమారు చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత కూడా ఈవీఎంలలో అధిక శాతం ఛార్జ్ ఉండటం అనుమానాస్పదమని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు తమ పార్టీ శ్రేణులపై అరెస్టులు, సోదాలు జరిపారని, ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను భారీగా మార్చారని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, దాదాపు 100 స్థానాల్లో తమ గెలుపును కాజేశారని ఆరోపించారు.

తరువాయి 2వ పేజీలో...

## రైతులకు అండగా

# ప్రజా ప్రభుత్వం



## వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి


**కేంద్రాల్లో సమస్యలను ఉన్నతాధికారాలను దృష్టికి వెంటనే తీసుకురావాలి**

**అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల ప్రతినిధి మే 05 (ప్రజాకలం) మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం యాసంగి (రబీ) 2025-26 వరిధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్ ) చేతన్ నితిన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రైతులు ప్రభుత్వంపై మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పై నమ్మకంతో ఉన్నారని ఆ నమ్మకం నిలబడితే బాధ్యత సంబంధిత అధికారులు అందరిపై ఉన్నదని అందుకు అనుగుణంగా రైస్ మిల్లర్లు, సొసైటీ సీఈవోలు, ప్యాక్స్ చైర్మన్లు మరియు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు అందరు సమన్వయంతో సకాలంలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి యాసంగి (రబీ) 2025 – 26 విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. జగిత్యాల జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గోడౌన్లలో స్టాక్ ఉన్నదని ఆ విషయం గమనించి సంబంధిత అధికారులు రైతులకు, మిల్లర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ సీజన్ కొనుగోలు పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా రైస్ మిల్లర్ల సమస్యలను దృష్టిలో ఉంచుకోవాలని పలు సూచనలు అందించారు. సంబంధిత అధికారులు మరియు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోళ్ల లో సమస్యలుంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలే కానీ రైతులను మిల్లుల వద్దకు పంపవద్దని అన్నారు. మిల్లుల వద్ద సమస్యలు ఉంటే అధికారులు మిల్లర్లతో చర్చించి సమస్యను పరిష్కరించాలని అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




## మే 7న చెన్నైలో

# విజయ్ ప్రమాణం


## నెహ్రూ స్టేడియం వేదికగా భారీ ఏర్పాట్లు

**-108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా టీవీకే అవతారం**

**-మెజార్టీ సంఖ్యకు 10 స్థానాల దూరంలో విజయ్ దళం**

**-మద్దతుపై కాంగ్రెస్, ఇతర పార్టీలతో చర్చలు**

చెన్నై: మే 05 : తమిళనాడు రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతూ, తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం వెలువడింది. మే 7న చెన్నైలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం వేదికగా ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రభుత్వం మరియు పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేపడుతున్నాయి. లక్షలాది మంది అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యే అవకాశముండటంతో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేస్తున్నారు. సినీ రంగంలో ''దళపతి''గా కోట్లాది అభిమానులను సంపాదించిన విజయ్, రాజకీయాల్లోకి ప్రవేశించిన కొద్దికాలంలోనే అదే ప్రభంజనాన్ని కొనసాగించడం విశేషం. 234 స్థానాలున్న



తమిళనాడు అసెంబ్లీలో 108 స్థానాలు గెలుచుకుని టీవీకే పార్టీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 కాగా, కేవలం 10 స్థానాల తేడాతో పూర్తి మెజార్టీ దాటలేకపోయినా, అధికార ఏర్పాటుకు విజయ్ దూసుకెళ్తున్నారు.

తరువాయి 2వ పేజీలో...

ప్రజా కలం

బుధవారం, మే 6, 2026

# విస్మరించకూడని వాస్తవం

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు భారతీయ జనతా పార్టీలోకి ఫిరాయించడం మూడు రకాల ప్రతిస్పందనలను పురిగొల్పింది. మొదటిది ఫిరాయింపుదారులపై ఏహ్యత. వారు సిగ్గూ శరమూ లేని అవకాశవాదులు అనే ఈసడింపు బాగా వ్యక్తమయింది. రెండోది ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను తప్పుపట్టడం. పార్టీలో సర్వాధినేతగా వెలిగిపోయేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే వ్యక్తిపూజను ప్రోత్సహిస్తున్నారని, తత్కారణంగా సమర్థులైన పలువురు నాయకులు ఆప్ నుంచి వెళ్లిపోవలసి వచ్చిందనే విమర్శలు వెల్లువెత్తాయి. మూడోది– వివేచనాపరులైన హిందూత్వ వ్యతిరేకులు ఎవరూ అసలు ఆప్‌కు ఓటు వేయరనే అనే వాదనను ముందుకు తీసుకువచ్చింది. ఆప్ ఆవిర్భావానికి దారితీసిన అవినీతి నిర్మూలనా ఉద్యమం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతుతోనే జరిగినందున ఆప్‌ను సమర్థించడమేమిటని ఆ వాదన చేస్తున్నవారు ప్రశ్నిస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ పదే పదే తానూ హిందూ మతస్థుడినేనని బహిరంగంగా చాటుకోవడాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. మత వివక్షకు వ్యతిరేకంగా ఢిల్లీలోని షహీన్‌బాగ్‌లో రోజుల తరబడి శాంతియుతంగా నిరసన తెలిపిన మహిళలకు.. కేజ్రీవాల్ సంఘీభావం తెలుపకపోవడాన్ని కూడా పలువురు ఆక్షేపించారు. ఈ విమర్శలు అన్నిటిలోనూ సమంజసత్వమున్నది, సందేహం లేదు. నైతిక విశ్వాసాలు, భావజాల నిబద్ధతతో కాకుండా ఆర్థిక ప్రలోభాలు, అవినీతి ఆరోపణలపై సంభావ్య దర్యాప్తులకు భయపడే ఈ ఫిరాయింపులు జరిగాయనేది స్పష్టం. ఆప్ విపత్కర పరిస్థితి ఈ వ్యాస రచయితకు ఒక విధమైన విచారాన్ని కలిగిస్తోంది. ఆలోచనాత్మకమైన విచారమది. ఆప్ తన పదమూడు సంవత్సరాలకు పైగా అస్తిత్వంలో భారత ప్రజాస్వామ్యాన్ని ప్రగాఢం చేసే మేలు పనులు కొన్ని చేసింది. ఇది విస్మరించకూడని వాస్తవం. ఆప్‌ను ప్రశంసించేందుకు మరొక ప్రముఖ కారణం కూడా ఉన్నది. ఢిల్లీలో అధికారంలో ఉండగా పాలనా వ్యవహారాలలో ఆ పార్టీ ప్రభుత్వం అమలుపరచిన సంస్కరణలు. పాఠశాల విద్యలో ఆ ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను నేను ప్రత్యేకంగా ప్రస్తావించదలిచాను. 2015లో ఆప్ అధికారంలోకి వచ్చిన వెంటనే పాఠశాల విద్యారంగానికి నిధుల కేటాయింపును ఇతోధికంగా పెంచింది. ప్రభుత్వ పాఠశాలలోని సదుపాయాలను మెరుగుపరిచేందుకు పూనుకుంది. కొత్త పాఠశాలల నేర్పాటు చేసింది. ఉన్న పాఠశాలలకు కొత్త భవనాలు నిర్మించింది. తరగతి గదుల్లో బోధనా సదుపాయాలను నవీకరణ చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సహేతుకంగా మరిన్ని అధికారాలు కల్పించింది. వారు తమ విచక్షణ ప్రకారం వినియోగించేందుకు నిధులు సమకూర్చింది. విద్యాశాఖ అధికారులపై ఆధారపడకుండా స్వతంత్రంగా వ్యవహరించే వెసులుబాటును ప్రధానోపాధ్యాయులకు కల్పించింది. ప్రభుత్వ పాఠశాలలకు మరింత స్వతంత్ర ప్రతిపత్తిని సమకూర్చడంతో పాటు అభ్యసన ఫలితాలు బాగా మెరుగుపడేలా ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించడమే ఆప్ ప్రభుత్వ విద్యా సంస్కరణల లక్ష్యం. 'బాల బాలికలందరికీ పఠనం, లేఖనం, అంకగణితంలో గట్టి పునాదులు నిర్మించడమే లక్ష్యంగా బోధనా కార్యక్రమాలను రూపొందించారని' యామినీ అయ్యర్ తన పరిశోధనా గ్రంథం Lessons in State Capacity from Delhiµs Schools లో రాశారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు బాలల అభ్యసన స్థాయిని బట్టి తరగతులను మూడు విధాలుగా పునర్వ్యవస్థీకరించారు. కొత్తగా రూపొందించిన బోధనా కార్యక్రమాలను అమలుపరిచేందుకు మెంటార్ టీచర్లు అనే కొత్త ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఎంపిక చేసి నియమించారు. వేసవి సెలవుల్లో బాలలకు పుస్తక పఠన మేళాలు నిర్వహించారు. కొత్త పాఠ్య పుస్తకాలను రూపొందించారు. జీవిత సత్యాలను బోధించే కథల ఆధారిత 'హ్యాపీనెస్ కరిక్యులమ్'ను రూపొందించి అమలుపరిచారు. ఈ పాఠాలపై విద్యార్థుల సామూహిక చర్చలను ప్రోత్సహించారు. ఆప్ అధికారంలోకి వచ్చిననాటికి ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాల విద్యారంగం పూర్తిగా భ్రష్టు పట్టిపోయి ఉందని, అయినా దానిని కొత్త దిశలో మెరుగ్గా ముందుకు నడిపించడంలో ఆప్ సర్కార్ సఫలమైందని యామిని ప్రశంసించారు. ఈ సంస్కరణల సాఫల్యానికి ప్రధాన కారకుడు విద్యామంత్రి మనీష్ సిసోడియా. విద్యారంగంపై సిసోడియా దృక్పథంలో నాలుగు విశిష్ట గుణాలు ఉన్నాయని ఆయనతో కలిసి పనిచేసిన విద్యావేత్త ఒకరు నాకు చెప్పారు. వాటిలో మొదటిది ఉపాధ్యాయుల పట్ల గౌరవ భావం; బోధనా వృత్తి ప్రాముఖ్యత, పవిత్రత పట్ల సంపూర్ణ అవగాహన. రెండోది పాఠశాలలు, తల్లిదండ్రుల మధ్య ప్రగాఢ సంబంధాలను పెంపొందించేందుకు సిసోడియా ఇచ్చిన అగ్ర ప్రాధాన్యం. మూడోది బాలల అభ్యసనంపై దృష్టిని కేంద్రీకరించాలని పాఠశాలలను ప్రేరేపించడం. చదువులో వెనుకబడినవారికి అవకాశాలు కల్పించి వారి ఎదుగుదలకు తోడ్పడాలని ఉపాధ్యాయులకు పదే పదే చెప్పేవారు. నాల్గవది పాఠ్య ప్రణాళికలను, సమస్త విద్యా బోధన ప్రక్రియను మానవతా దృక్కోణంలో రూపొందించేందుకు సిసోడియా నిరంతర కృషి. విద్య పట్ల ఆయన దృక్పథం ప్రజా కేంద్రితమైనది. పాఠశాల వ్యవస్థతో ప్రమేయమున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బాలల శ్రేయస్సుకు అగ్ర ప్రాధాన్యమిచ్చేది. సిసోడియాలోని మరొక విలక్షణతను కూడా నేను ప్రస్తావించదలుచుకున్నాను. అది: వినయశీల ఉత్సుకత. విద్వజ్జులు, విద్యారంగంలో కృషి చేస్తున్న ఎన్జీఓలు చెప్పే విషయాలను శ్రద్ధగా విని, పరిస్థితులను మెరుగుపరిచేందుకు వారి సలహాలు తీసుకుని పాటించడమనేది మన రాజకీయవేత్తలలో చాలా అరుదు. ఇటువంటి విశిష్ట గుణం సిసోడియాలో ఉన్నది. ఆయన అందరికీ అందుబాటులో ఉంటారు. ఎటువంటి భేషజాలకు పోకుండా ఎదుటివారు చెప్పేది శ్రద్ధగా వింటారు. తగిన రీతిలో నిర్ణయాలు తీసుకుంటారు. సిసోడియా క్రమబద్ధంగా పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించేవారు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే విద్యా వ్యాసంగాలపై అభిరుచి ఉండి, విద్యారంగ పరిస్థితులను మెరుగుపరచడంపై నిబద్ధత ఉన్న అధికారుల బృందం నొకదాన్ని ఆయన సమీకరించారు. దురదృష్టవశాత్తు 2020 తరువాత ఈ విద్యా సంస్కరణల పురోగతి కుంటుపడింది. కోవిడ్ ఉపద్రవం ఇందుకొక పాక్షిక కారణం కాగా, ఆ ఏడాది ఆప్ ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు మళ్లీ అధికారం అప్పగించడంతో ఆ సర్కార్‌పై కేంద్రం వ్యతిరేకత మరింత తీవ్రమయింది. పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో విద్యామంత్రితో కలిసి ప్రశస్త కృషిచేసిన పీడబ్ల్యూడీ మంత్రి సత్యేంద్ర జైన్‌ను 2022లో అరెస్ట్ చేశారు. 2023లో సిసోడియా సైతం జైలుకు వెళ్లారు; 2024లో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌నే అరెస్ట్ చేసి జైలులో నిర్బంధించారు. ఆప్ పట్ల కేంద్ర ప్రభుత్వ రాజకీయ శత్రుత్వం, కక్షసాధింపు వైఖరి కారణంగానే ఈ పరిణామాలు సంభవించాయి. ఫలితంగా, భ్రష్టుపట్టిన ప్రభుత్వ విద్యా వ్యవస్థను మౌలికంగా మెరుగుపరిచేందుకు ఆప్ సర్కార్ చేపట్టిన దార్శనిక విద్యా సంస్కరణలు మందగించాయి.

## పదవ తరగతి ఫలితాల్లో

# నోబెల్ హై స్కూల్ ఘనవిజయం

### - జిల్లా టాపర్లను సన్మానించిన ఎమ్మెల్యే విజయ రమణ రావు



పెద్దపల్లి,మే 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో పెద్దపల్లి జిల్లాలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పెద్దకల్వల నోబెల్ హై స్కూల్ విద్యార్థులను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు ఘనంగా సన్మానించారు. జిల్లా స్థాయిలో 589 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన కె. తేజస్వినితో పాటు,583 మార్కులతో విశిష్ట ప్రతిభ కనబరిచిన డి. వైష్ణవిలను ఎమ్మెల్యే శాలువాలు కప్పి,పూలగుచ్ఛాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ అద్భుత విజయం వారి కఠోర శ్రమ,పట్టుదల మరియు సమయపాలనకు నిదర్శనమని కొనియాడారు.భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఈ.మోహన్ రాజా,ప్రిన్సిపల్ శ్రీమతి ప్రణీత సారథ్యంలో ఉపాధ్యాయ బృందం అందించిన నాణ్యమైన బోధన,క్రమశిక్షణ మరియు నిరంతర పర్యవేక్షణ వల్లే జిల్లా స్థాయిలో ఇటువంటి గొప్ప ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఈ. మోహన్ రాజా మాట్లాడుతూ విద్యార్థుల విజయమే తమ లక్ష్యమని,రాబోయే రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తామని తెలిపారు.ప్రిన్సిపల్ ప్రణీత విద్యార్థుల కృషిని అభినందిస్తూ,వారి విజయానికి తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు.తమ ప్రతిభను గుర్తించి గౌరవించినందుకు విద్యార్థులు ఎమ్మెల్యేకి మరియు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# అయిల్ ఫామ్ పంట తో అధిక లాభాలు

### - పంట మార్పిడి చేస్తూ నూతన వంగడాలపై దృష్టి పెట్టాలి

### - ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నిర్మల్ మే05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

రైతులు అయిల్ ఫామ్ పంటను వేసి అధిక లాభాలు సాధించాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు.మంగళవారం భైంసా లోని శ్రీ బంకెట్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అయిల్ ఫామ్ పంట వేయాలని రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీని సద్వినియోగం చేసుకొని పంట వేయాల్సిందిగా సూచించారు.. నియోజకవర్గం లో ప్రస్తుతం 4200 ఎకరాల్లో రైతులు పంటను వేయడం జరిగిందన్నారు. పంట వేసినప్పటినుండి మూడు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చాన్నారు. 20 వేల ఎకరాల వరకు వరకు పంట వేస్తె భవిష్యత్తు లో మన ప్రాంతం లో అయిల్ ఫామ్ ఇండస్ట్రీ వచ్చే అవకాశం ఉందన్నారు.. ఉపాధి హామీ పథకం లో రైతుల కోసం ఎన్నో స్కీమ్ లు ఉన్నాయని వాటిని వివరించాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు. పంట మార్పిడి తో రైతులు లాభాల బాట పడతారని ప్రతి రైతు



భూసార పరీక్షలు చేయించుకోవాలని,రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడితే ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదకరమన్నారు... అనంతరం కార్యక్రమం లో ఉత్తమ రైతులను సన్మానించారు.. అధికారులు అయిల్ ఫామ్ పంట పై ప్రెజెంటేషన్ ఇచ్చి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తాత్రి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ బాలు నాయక్, ఎడిఎ లు వీణ శ్రీనివాస్ రాజు, ఉద్యానవన శాఖ అధికారి జావీద్ పాషా, వ్యవసాయ శాఖ అధికారులు,, పలువురు సర్పంచ్ లు రైతులు పాల్గొన్నారు..

# యోగాతో ఆత్మవిశ్వాసం సంపూర్ణ ఆరోగ్యం



### - ప్రముఖ యోగ శిక్షకురాలు తనశ్రీ

నిర్మల్ మే05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

యోగతోనే ఆత్మవిశ్వాసం సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ యోగా శిక్షకురాలు తనశ్రీ తెలిపారు. భైంసా పట్టణంలోని ఏపీ నగర్ కాలనీకు చెందిన తనశ్రీ యోగా శిక్షణలో ఉపాధ్యాయులుగా వైసీ 3 గ్రేడ్ వన్ శిక్షణ పూర్తి చేసుకున్నారు. సందర్భంగా యోగ ప్రయోజనాలను వివరించారు. యోగ అనేది శరీరాన్ని, మనస్సును, ఆత్మను అనుసంధానించే ఒక అద్భుతమైన ప్రక్రియ అని తెలిపారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందన్నారు. యోగ వల్ల శారీరక ప్రయోజనాలు అధికంగా ఉన్నాయని అన్నారు. యోగాసనాలు వేయడం వల్ల శరీర, కండరాల దృఢత్వం పెరుగుతుందన్నారు. శరీరంలోని వివిధ భాగాలను ఉత్తేజితం చేయడం ద్వారా కండరాలు బలపడతాయని తెలిపారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి రక్తపోటు నియంత్రణలో ఉంటుందని పేర్కొన్నారు. ప్రాణాయామం, ఆసనాల ద్వారా శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లి, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ధ్యానం, శ్వాసక్రియల ద్వారా మానసిక ఒత్తిడి, ఆందోళన గణనీయంగా తగ్గుతాయన్నారు. యోగా వల్ల మనస్సు ప్రశాంతంగా మారి చేసే పనులపై ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని సూచించారు. నిద్రలేమితో బాధపడేవారికి యోగా ఒక అద్భుతమైన పరిష్కారమని ఇది ప్రశాంతమైన నిద్రకు తోడ్పడుతుంది. సూర్య నమస్కారాలు వంటి ప్రక్రియలు శరీరంలోని అదనపు కొవ్వును కరిగించి, బరువును అదుపులో ఉంచుతాయి అన్నారు. ప్రాణాయామం ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచి, శ్వాస సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. క్రమశిక్షణతో కూడిన యోగా అభ్యాసం వల్ల వ్యక్తిలో సానుకూల దృక్పథం ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో యోగ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని ప్రతి ఒక్కరూ యోగ పట్ల ఆసక్తికరచాలని తెలియజేశారు. శిక్షణను పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. యువతులు, మహిళలకు యోగకు సంబంధించిన ప్రాథమిక జ్ఞానాన్ని అందించి దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడకుండా సలహాలు సూచనలు ఇస్తానన్నారు.

## అడ్వకేట్ పై దాడి కేసులో

# నలుగురు రిమాండ్

### ముగ్గురు పరారీ - వివరాలు వెల్లడించిన సీఐ లక్ష్మి నారాయణ

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 05(ప్రజా కలం) కోరుట్ల పట్టణానికి చెందిన అడ్వకేట్ పై దాడి చేసిన ఘటనలో నలుగురు వ్యక్తులను చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ లక్ష్మి నారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. కోరుట్ల కు చెందిన అడ్వకేట్ గంగుల సత్యార్థ ప్రకాష్ పై గత నెల 24 వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని ఇచ్చిన పిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి ఖైరి లత, అరికొప్పుల శేఖర్, మాగాని మహేందర్, కుంచపు వెంకటేష్ అలియాస్ డ్యాని లతో పాటు మరో ముగ్గురిని నిందితులుగా గుర్తించి నలుగురిని కోర్టులో




హాజరుపరచి 14 రోజుల రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. మరో ముగ్గురు పరారీలో ఉండగా వారిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు.ఆయన వెంట ఎస్సై చిరంజీవి, సిబ్బంది ఉన్నారు.

# బక్రీద్ సందర్భంగా పీస్ కమిటీ సదస్సు




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే05 (ప్రజాకలం) కోరుట్ల సీఐ కే. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి ఎస్ఐ'ల ఆధ్వర్యంలో రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా మూడు మండలాలకు చెందిన బిజెపి ముఖ్య కార్యకర్తలతో పీస్ కమిటీ సమావేశం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన సంఘటన దృష్టిలో ఉంచుకొని అలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండడం, శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీస్ వారికి సహకరించాలని సూచించారు. వారికి తెలిసిన ఏ విషయమైనా సంబంధిత పోలీస్ వారికి మాత్రమే డైరెక్ట్ గా గాని లేదా 100 ద్వారా గాని లేదా ఫోన్ ద్వారా గాని తెలియజేసి పోలీసు వారికి సహకరించాలి తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని, దాని ద్వారా జరిగే పరిణామాల గురించి నష్టాల గురించి తెలియజేస్తూ వారికి తగిన సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై ఎం.చిరంజీవి, రామచంద్రం, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన మెట్ పల్లి కమిషనర్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 05 ప్రజాకలం నూతనంగా మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ గా నియమితులైన డి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కు శ్రీనివాస్ గౌడ్ పూల బోకే అందించగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.



# తిరుపతి వెళ్లే ఎక్స్ ప్రెస్ రైలు మెట్ పల్లిలో ఆపాలి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 05 (ప్రజాకలం) మెట్ పల్లి పట్టణ, పరిసర మండలాలైన మెట్టుపల్లి, ఇబ్రహీంపట్నం మల్లాపూర్, నిర్మల్ జిల్లా ఖానాపూర్, మామడ, నిజామాబాద్, జిల్లా మోర్తాడ్ కమ్మర్పల్లి, మండలాల ప్రజల సౌకర్యార్థం నాందేడు టు తిరుచానూరు వెళ్ళు రైలును మెట్టుపల్లి రైల్వే స్టేషన్ లో ఆపాలని మెట్ పల్లి నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ సభ్యులు మెట్టుపల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు తోకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గుంటుక సదాశివ్, ఉపాధ్యక్షులు మార్గం లింగారెడ్డి, కార్యదర్శి పొట్ట ప్రేమ్ దేశరాజు, సౌర కంటి కిషన్, దేవలింగం, బొక్కెనపల్లి నాగరాజు, సుంకే అశోక్, జగ్గాసాగర్ సర్పంచి పుల్ల జగన్ గౌడ్, నాంపల్లి గట్టయ్య లు ఉన్నారు.

# సర్వీస్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్





పెద్దపల్లి,మే 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీ పరిధిలోని సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వీస్ రోడ్డు పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.పనుల్లో జాప్యం వల్ల వాహనదారులు,స్థానిక ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా రోడ్డుకు మధ్యలో ఉండి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను వెంటనే పక్కకు తొలగించాలని స్పష్టం చేశారు.రహదారి పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పనులను పకడ్బందీగా పూర్తి చేయాలి.రామగుండం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు,పార్టీ నాయకులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్‌తో రైతులకు ఆర్థిక స్వయం సమృద్ధి

### -సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.గంగాధర్

### -ఈ నెల 7న పీఎం కుసుమ్ అవగాహన సదస్సులు

పెద్దపల్లి,మే05:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ప్రతిష్టాత్మకముగా చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా,ఈ నెల 7న పెద్దపల్లి మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో వ్యవసాయ క్షేత్రాలు–సౌర విద్యుత్ కేంద్రాలు పియం కుసుమ్ అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు.సాగు వ్యయాన్ని తగ్గించి రైతులకు ఆర్థిక స్వయం సమృద్ధిని చేకూర్చడమే లక్ష్యంగా సాగే ఈ సదస్సులో,పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాముఖ్యతను పియం కుసుమ్ పథకం ద్వారా లభించే రాయితీలు,ప్రయోజనాలను నిపుణులు క్షేత్రస్థాయిలో వివరిస్తారు. తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దృశ్య–శ్రవణ మాధ్యమాల ద్వారా ప్రదర్శనలు ఇస్తూ, ఇప్పటికే సౌర పంపుసెట్లను వినియోగిస్తున్న రైతుల అనుభవాలను పంచుకుంటూ సాగే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,ప్రజా ప్రతినిధులు,విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొంటారని,పర్యావరణ హితమైన సౌర శక్తిని అందిపుచ్చుకుని అదనపు ఆదాయాన్ని గడించేందుకు జిల్లాలోని రైతులు,రైతు ఉత్పత్తిదారుల సంఘాలు మరియు సహకార సంఘాల సభ్యులు ఉదయం 9 గంటలకే తమ పేర్లను నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.గంగాధర్ ఆ ప్రకటనలో కోరారు.



## హిందూ కాషాయ జెండాల తోరణాల తొలగింపు

### - ఎంపిడిఒ కార్యాలయం ముందు నిరసన

రుద్రంగి, మే 05, (ప్రజాకలం ప్రతినిధి)

హిందూ సమ్మేళనం నాడు రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామంలో అలంకరించిన హిందూ జెండాలను తోరణాలను గ్రామ పంచాయతీ సిబ్బంది



తొలగించడంతో వివాదం నెలకొంది. కార్యదర్శి ఆదేశాల మేరకే తొలగిస్తున్నమని సిబ్బంది చెప్పడంతో హిందువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యదర్శి కి ఫోన్ చేయగా హిందువులు జెండాలను చెత్తగా కార్యదర్శి వర్ణించడం బాధాకరమని అన్నారు. పార్టీ జెండాలను, ఫ్లెక్సీలను తొలగించిన పట్టిచ్చుకునే వాళ్ళము కాదని కానీ హిందువుల మనోభావాలు దెబ్బ తీసే విదంగా హిందువుల జెండాను తొలగించి చెత్త ట్రాక్టర్ లో పడేయడం బాధాకరమని అన్నారు. గ్రామంలో ఎక్కడిక్కడే చెత్త చెదారం పేరుకుపోయిందని దాని గురించి చర్యలు తీసుకోకుండా హిందువుల జెండాలను తోరణాలను తొలగించడం ఏంటని నిలదీశారు. ఎవరు చెపితే తోరణాలు తీసేసారో వల్లపేరు చెప్పాలని కార్యదర్శి ని నిలదీశారు.కాంగ్రెస్ పార్టీ బిఆరెస్ పార్టీ ఫ్లెక్సీలు రెండు మూడు నెలలు ఉన్న తొలగించరు కానీ హిందువుల జెండాలనుఎలా తొలగిస్తారనిఅధికారులను ప్రశ్నించారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన ఎంపీటీవో గణేష్



ఇబ్రహీంపట్నం మే 5 (ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని గోధూర్గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఈరోజు ఎంపీడీవో. గణేష్. పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న పనులను ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడిన ఎంపీడీవో, పనులనునాణ్యతతోనిర్వహించాలని, కూలీలందరికీ ఓర్స్ పాకెట్స్ పంపిణీ చేశారు. కూలీలతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ఎక్కువ సంఖ్యలో కూలీలు హాజరై ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా పనులు సక్రమంగా చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వంశీ , సర్పంచ్ బండి రాజేష్ పాల్గొన్నారు.

## వరద కాలువ జనరేటర్.. ఇరిగేషన్ కార్యాలయ నిర్మాణంకు నిధులు మంజూరు

### మంజూరు చేసిన మంత్రికి నాయకుల కృతజ్ఞతలు

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 05 (ప్రజాకలం) కోరుట్ల నియోజకవర్గం గుండా ప్రవహించే శ్రీరాంసాగర్ వరద కాలువ గేట్ల అత్యవసర నిర్వహణ కోసం డీజిల్ జనరేటర్ 49 లక్షల రూపాయలు మెట్ పల్లి ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయ నిర్మాణం కోసం 92 లక్షల రూపాయలు మంజూరయ్యాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వెల్లడించారు.

కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ప్రత్తిపాదన మేరకు మంజూరు అయిన ఈ నిధులతో ఇరిగేషన్ కార్యాలయం నిర్మాణం పూర్తి చేయాలని అదే విధంగా జనరేటర్ వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను కోరారు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర భారీ మధ్యతరహానీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి కి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### -జిల్లా కో-ఆర్డినేటర్ మణి దీప్తి

పెద్దపల్లి,మే 05:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కో-ఆర్డినేటర్ మని దీప్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎటువంటి ప్రవేశ పరీక్ష ఉండదు.విద్యార్థులు పదో తరగతిలో సాధించిన మార్కుల జీపీఏ ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందని,బాలురకు సుల్తానాబాద్, కాటారం,రామగుండం మొత్తం 240 సీట్లు బాలికలకు పెద్దపల్లి,రామగుండం, సుల్తానాబాద్,గుంజపడుగు మొత్తం 320 సీట్లు అందుబాటులో ఉన్నాయని,ఆసక్తి గల విద్యార్థులు మే12 లో దరఖాస్తు చేసుకోవాలి. అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా కింది ఇచ్చిన వెబ్సైట్లలో సమర్పించవచ్చు.https://mjptbcwreis.telangana.gov.in ,https://mjptbcadmissions.org/MJP-inter ఇప్పటికే బి.సి.గురుకుల పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు విడిగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు.వారి దరఖాస్తులు నేరుగా సంబంధిత పాఠశాలల నుండే పంపించబడతాయని,జిల్లాలోని అర్హులైన విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కో-ఆర్డినేటర్ మని దీప్తి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## లాభదాయక పంటలపై రైతులు దృష్టి సారించాలి

### - ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామణరావు




ఎలిగేడు,మే05:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రైతులు పంట మార్పిడి చేసి లాభదాయక పంటలపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామణరావు సూచించారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎలిగేడు మండలంలో మంగళవారం నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామణరావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామణరావు మాట్లాడుతూ తన చిన్ననాటి రోజుల్లో ఎలిగేడు మండలంలో కాలువ నీరు అందుబాటులో లేకపోయేదని గుర్తుచేశారు.అనంతరం జవహర్లాల్ నెహ్రూ,ఇందిరా గాంధీ నాయకత్వంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగి కాలువల ద్వారా రైతులకు నీరు అందించబడిందన్నారు.మొదటి దశలో అప్పటి కరీంనగర్ జిల్లాలో 5.4 లక్షల ఎకరాలకు నీరు అందించగా,అందులో 1.4 లక్షల ఎకరాలు పెద్దపల్లిలోనే ఉన్నాయని తెలిపారు.2014 తర్వాత శ్రీరాంసాగర్ కాలువలను నిర్లక్ష్యం చేసి ఇతర ప్రాజెక్టులపై దృష్టి సారించడం వల్ల ఈ ప్రాంత రైతులకు నష్టం జరిగిందని విమర్శించారు.గతంలో పెసర్లు,జొన్నలు,కందులు వంటి పంటలు పండించిన రైతులు ఇప్పుడు ఎక్కువగా వరి పంటపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు.ఇది రైతులకు లాభదాయకం కాదని, పంట మార్పిడి చేపట్టి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు.రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని, భూమి సారాన్ని కాపాడేందుకు యూరియా వినియోగాన్ని తగ్గించాలని,పంట అవశేషాలను కాల్చడం మానుకోవాలని సూచించారు.మన నియోజకవర్గంలో కొంతమంది రైతులు ఎకరానికి రూ.1 లక్ష నుండి రూ.1.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. వచ్చే ఏడాది ఎలిగేడు మండలంలో కనీసం వెయ్యి ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకొని అధికారులు,ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

**ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు అధిక ఆదాయం**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

ప్రభుత్వం రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహిస్తున్నదని తెలిపారు.ఆయిల్ పామ్ సాగులో అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని,మొదటి నాలుగేళ్లపాటు ఎకరానికి సుమారు రూ.52 వేల వరకు సబ్సిడీ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు.అంతర్ పంటలు పూర్తి మద్దతు ఉంటుందని,ఐదేళ్ల క్రితం రూ.14 వేలుగా ఉన్న ఆయిల్ పామ్ ధర ప్రస్తుతం రూ.23 వేల వరకు పెరిగిందని తెలిపారు.భవిష్యత్తులో కూడా ధరలు పెరుగుతాయని,దేశంలో నూనెలకు దిగుమతులపై ఆధారపడుతున్నందున ఆయిల్ పామ్కు మంచి మార్కెట్ ఉందన్నారు.శ్రీరాంపూర్ ప్రాంతంలో కొత్త ఫ్యాక్టరీ రాబోతుండడంతో మార్కెటింగ్ సమస్యలు ఉండవని తెలిపారు.పెద్దపల్లి జిల్లా రైతులు సంపన్న రైతులుగా పేరొందినందున ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని సూచించారు.అదే విధంగా వరి సాగు రోజురోజుకీ పెరుగుతున్నదని, నాలుగేళ్లతో పోలిస్తే ప్రస్తుతం రోజుకు ఏడు రెట్లు ఎక్కువ వరి కొనుగోలు చేస్తున్నప్పటికీ ఇంకా అధికంగా మార్కెట్కు వస్తున్నదని తెలిపారు.అధిక ఉత్పత్తి రైతులకు లాభదాయకం కాదని హెచ్చరించారు.వడగండ్ల వానలు పెరుగుతున్న నేపథ్యంలో పంట నష్టాలను తగ్గించేందుకు రబీ సీజన్ను 7 నుంచి 10 రోజులు ముందుకు మార్చేలా రైతులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,తహసిల్దార్న యాకన్న,ప్రజాప్రతినిధులు,రైతులు,తదితరులు,పాల్గొన్నారు.

## రైతు డిక్లరేషన్ అమలు చేశాకే వారోత్సవాలు జరపాలి

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం



గొల్లపల్లి మే 05 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండల కేంద్రంలో బీజేపీ అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణలో 2023లో జరిగిన ఎన్నికలకు ముందు వరంగల్ లో రైతు డిక్లేషన్ పేరిట ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని 2023లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిందని ఎకరానికి రైతు భరోసా 15,000 కౌలు రైతులకు 15,000 వ్యవసాయ కూలీలకు 12,000 వరికి క్వింటాలుకు 500 బోనస్ అంటూ బోగస్ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. 2023 డిసెంబర్ 9 కంటే ముందు రైతులు బ్యాంకులో తీసుకున్న పంట రుణాలు తక్కువ మొత్తంగా ఉంటే వెంటనే చెల్లించి రెండు లక్షల వరకు రుణాలు తెచ్చుకోవాలని రెండు లక్షల మొత్తాన్ని డిసెంబర్ 9 తారీఖున సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని ఇంతవరకు చేయనందుకా రైతు వారోత్సవాలు జరుపుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన రైతులకు ప్రభుత్వం ఇచ్చే రైతు బీమా ఇవ్వనందుకా రైతు వారోత్సవాలు అంటూ నిలదీశారు. రైతులు అధిక దిగుబడి సాధించడం కోసం భూసార పరీక్షలు చేసి ఏ ఏ ఎరువులు ఎంత మోతాదులో వాడాలో రైతులకు తెలియజేయడం కోసం కేంద్రము కోట్లాది రూపాయలు వెచ్చించి భూసార పరీక్షలు చేయాలని కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తే తెలంగాణలోని ఏ ఒక్కరైతు భూమికి ఇంతవరకు భూసార పరీక్షలు చేయలేదని అన్నారు.అతివృష్టి,అనావృష్టి, అగ్ని ప్రమాదాలకు నష్టపోయిన రైతులకు నైసా నయా పైసా ఇవ్వలేదని అన్నారు. ఇన్ని రకాలుగా రైతులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆలోచించి వ్యవసాయ సహకార సంఘాలకు నిర్వీర్యం చేయడానికి నామినేటెడ్ పద్ధతిలో సహకార సంఘాలకు పాలకవర్గాలను నియమించాలని మంత్రి వర్గ మండలిలో తీసుకున్న నిర్ణయం సరికాదన్నారు.ఈసమావేశంలో మండల అధ్యక్షుడు చెవులమద్ది శేఖర్, యువమోర్చా జిల్లా నాయకులు లక్కాకుల వెంకటేష్,మండల ప్రధాన కార్యదర్శి దూస ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం

### - ధర్మపురి మాతృ శ్రీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ధర్మపురి ఉద్యాన శాఖ అధికారి ఎం అర్చన

ఎండపల్లి, మే 05 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉద్యాన శాఖ ఆధ్వర్యం లో ధర్మపురి నియోజ కవర్గ స్థాయి సమావేశం లో పలు మండలాల రైతులు ధర్మపురి, బుగ్గారం, గొల్లపల్లి, వెల్గటూర్, ఎండపల్లి, పెగడపల్లి రైతులకు కూరగాయల సాగు, ఆయిల్ పామ్ పంట సాగు ఇతర ఉద్యాన పంటలు సాగు, వివిధ ప్రభుత్వ పథకాల పై అధికారులు, శాస్త్ర వేత్తలచే నియోజకవర్గ స్థాయి సమావేశం మంగళవారం రోజున ధర్మపురి మాతృ శ్రీ ఫంక్షన్ హాల్ ఏసి నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యం లో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వ హించారు. రైతులు ప్రజా ప్రతినిధులు, ఉదయం 9 గంటల నుండి 12.30 గంటల వరకు జరిగిన సమావేశం లో చపాల్గొన్నారు. దీనిలో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎవరైనా రైతులు ఉద్యాన శాఖ పథకాలకు, డ్రిప్, స్ప్రింక్లర్స్ కు దరఖాస్తు చేసు కోవాలనుకుంటే 1) పట్టాదారు పాసు




పుస్తకం జిరాక్స్, 2) బ్యాంక్ ఖాతా జిరాక్స్, 3)ఆధార్ కార్డు జిరాక్స్, 4)పాస్పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ధర్మపురి హార్టికల్చర్ అధికారి ఎం అర్చన తెలిపారు. రైతులుఉద్యాన శాఖ లో అప్లై చేయదలచుకున్న రైతులు ఈ క్రింది సెల్ ఫోన్ నంబర్లను 8977714042, 8309145109 అనే ఫోన్ నంబర్ల ను సంప్రదించా ల్సిందిగా ఉద్యాన శాఖ అధికారి ఎం అర్చన తెలిపారు. ఈ కార్య క్రమం లో హెచ్ ఈ ఓ లు వేముల వంశీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నట్లు ధర్మపురి ఉద్యాన శాఖ అధికారి ఎం అర్చన తెలిపారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి రానీయొద్దు


### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,మే 05:(ప్రజకలం జిల్లాప్రతినిధి)

వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం సమగ్ర జిల్లా కలెక్టరేట్లో తాగునీటి సరఫరా,వేసవి యాక్షన్ ప్లాన్పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాలో ఎక్కడైనా అంతరాయం కలిగితే వెంటనే స్థానిక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు నీటి కొరతతో ఒత్తిడికి గురికాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.కొత్త గృహ కనెక్షన్లను గ్రామ పంచాయతీ నిధుల ద్వారా వేగంగా మంజూరు చేయాలని తెలిపారు.పైప్లైన్ లీకేజీలను వెంటనే మరమ్మతు చేసి నీటి వృథా నివారించాలన్నారు.ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల చిన్నపాటి మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఇందిరమ్మ హౌసింగ్ పథకం పురోగతిని వేగవంతం చేయాలని,లబ్ధిదారులందరిని సంప్రదించి గృహ నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలని తెలిపారు.నిర్మాణ పురోగతిని బట్టి బిల్లులు చెల్లించడంతో పాటు అవసరమైన నమోదు వివరాలను సమయానుసారం నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణ చంద్రర్, ఇంట్రా ఈఈ శ్రీనివాస్,పీడీ హౌసింగ్ రాజేశ్వర్,ఎంపీడీవోలు,తదితర అధికారులు పాల్గొన్నారు.

## పాము కాటు తో మహిళ మృతి



గొల్లపల్లి, మే 05 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో. సోమవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బండారి లక్ష్మి (55) అనే మహిళ నాగుపాము కాటుకు గురై మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులు తెలిసిన వివరాల ప్రకారం, రాత్రి ఇంట్లో నిద్రిసున్న సమయంలో లక్ష్మిని పాము కాటేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే అప్రమత్తమై ఆమెను సమీప హాస్పిటల్ కు తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. వేసవి కాలంలో పాముల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులకు అధికారులు సూచించారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,మే05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ధాన్యం లోడింగ్,అన్లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ ఐకెపీ,మంథనిలోని గంగపురి ఐకెపి కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షపరిశీలించారు.ఈ పరిశీలనలో భాగంగా కేంద్రానికి వచ్చిన పంట పరిమాణం,ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తేమ ఉన్న పంటను వెంటనే కొనుగోలు చేసి మిల్లర్లకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేంద్రంలో అవసరమైన తార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని,గన్నీ బ్యాగుల సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.వేడిగాలుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కేంద్రంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ఉదయం,సాయంత్రం వేళల్లో లోడింగ్,అన్లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రవాణా వాహనాలు,హమాలీల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యాకన్న,మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్,ఏడిఏ అంజని,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైద్యుల భర్తీకి ముఖాముఖి ఇంటర్వ్యూలు

### - జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె.శ్రీధర్



పెద్దపల్లి,మే 05:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని,ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 2 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్,3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎంబిబిఎస్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు.ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటాతో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు వేతనం,సివిల్ అసిస్టెంట్ సర్జన్ కి వేతనం రూపాయలు 52,351 ఉంటుందని,ఇతర వివరాలకు 9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సహకార బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ ముధోల్ కు బదిలీ

తానూర్, మే 5(ప్రజా కలం): నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలోని సహకార బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ ముధోల్ కు బదిలీ అయ్యారు, బదిలీపై వెళ్తున్న శ్రీకాంత్ ను మంగళవారం మండల ప్రజాప్రతినిధులు, సహకార బ్యాంక్ సిబ్బంది, పీఏసీఎస్ సిబ్బంది ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు శ్రీకాంత్ అందించిన సేవలను కొనియాడారు.

## తానూర్ లో లారీల కొరత:

### - నిలిచిపోయిన మొక్కజొన్న కొనుగోళ్లు, ఆందోళనలో రైతన్నలు

తానూర్,మే 05(ప్రజా కలం): తానూర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న తానూర్, బెల్తారోడ గోదాము మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,గత కొన్ని రోజులుగా ఈ సబ్ సెంటర్ వద్ద లారీల కొరత తీవ్రంగా ఉండటంతో అధికారులు కాంటాను (తూకం) నిలిపివేశారు, కొనుగోలు కేంద్రం తెరిచే ఉంటుందని భావించి రైతులు తమ మొక్కజొన్న పంటను పెద్ద ఎత్తున గోదాము ముందుకు తీసుకువచ్చారు, అయితే, వచ్చిన పంటను తరలించేందుకు తగినన్ని లారీలు రాకపోవడంతో తూకం వేయడం సాధ్యపడటం లేదు, దీనివల్ల గోదాము ప్రాంగణంలో మొక్కజొన్న రాశులు పేరుకుపోయాయి,లారీలు లేక కాంటా బందు కావడంతో, ఆకాశం మేఘావృతమైతే తమ పంట ఎక్కడ తడిసిపోతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే లారీలను ఏర్పాటు చేసి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## బోంద్రేట్ గ్రామంలో విద్యుత్ ఘాతానికి మక్క పంట దగ్ధం: కన్నీరుమున్నీరవుతున్న రైతులు



తానూర్, మే 05(ప్రజా కలం):
కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ రూపంలో వచ్చిన ప్రమాదం ఆ రైతుల ఆశలను అడియాశలు చేసింది, తానూర్ మండలం బోంద్రేట్ గ్రామంలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు 6 ఎకరాల మక్క (మొక్కజొన్న) పంట పూర్తిగా కాలి బూడిదయ్యింది.
ఘటన వివరాలు ఇలా ఉన్నాయి..
బోంద్రేట్ గ్రామానికి చెందిన రైతులు షిందే సుదర్శన్, కావేరి, జనార్ధన్లకు చెందిన మక్క తోటల్లో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించింది, క్షణాల్లోనే మంటలు వ్యాపించడంతో, ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్లముందే కాలి బూడిదైపోయింది, రైతులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, ఎండ తీవ్రతకు మంటలు వేగంగా వ్యాపించడంతో ఏమీ చేయలేకపోయారు.
రైతుల ఆవేదన:
పెట్టుబడుల కోసం అప్పులు చేసి, రాత్రింబవళ్లు శ్రమించి పండించిన పంట ఇలా అగ్నికి ఆహుతి కావడంతో బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు, "చేతికి వచ్చిన పంట కాలి బూడిదైపోవడంతో మాకు తీరని లోటు మిగిలిందని" రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ప్రభుత్వ సాయం కోసం వేడుకోలు..
ప్రమాదం కారణంగా లక్షల్లో నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు,విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు మండిపడుతున్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్ర్రాన్ని పరిశీలిస్తున్న నాయబు తాసిల్దార్ ఖాదర్ భాయ్



మెట్ పల్లి రూరల్ , మే 05:(ప్రజా కలం):మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ వడ్ల కొనుగోలు కేంద్రాన్నికి వచ్చిన సందర్భంగా సర్పంచ్ పుల్ల సాయగౌడ్ మిల్లార్లతో మాట్లాడి వడ్ల కొనుగోలు వేగవంతంచేశి రైతులకు మేలు చేయాలనీ అకాల వర్షాలు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి సంచులు లారీలు వెంటనే పంపి కొనుగోలు చేయాలనీ కోరారుఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ లకమా చిన్నయ్య జి పి ఏ లక్ష్మాన్ పిడగు అంజయ్య రఘుపతి రెడ్డి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్..

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 05 (ప్రజాకలం) గంజాయి సరఫరా చేస్తున్న బీహార్ కు చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు కోరుట్ల ఎస్సై చిరంజీవి తెలిపారు. బీహార్ కు చెందిన మాలిక్ కుమార్ (28) కోరుట్ల లోని రైస్ మిల్ లో కూలి పని చేస్తూ బీహార్ నుండి వచ్చినప్పుడు గంజాయి తీసుకువస్తూ అమ్ముతున్నాడన్న సమాచారంతో నిఘా నిర్వహించగా కోరుట్ల కాలేజ్ గ్రౌండ్ లో అమ్ముతున్నాడన్న సమాచారంతో అదుపులోకి తీసుకొని వంద గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.



## ప్రజలకు త్రాగు నీటి సమస్యలు
# తలెత్తకుండా చూడాలి

### - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ మే05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)
ప్రజలకు త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్, భవేశ్ మిశ్రా త్రాగునీటి అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఎవరికి ఎట్టి పరిస్థితుల్లో త్రాగునీటి కొరత రాకూడదని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు అంతా గతంలో నీటి సమస్య ఏర్పడిన ప్రాంతాలను గుర్తించి, నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రోజువారి నీటి సరఫరా లో ఆటంకాలు ఎదురైతే, సమస్యలు తీర్చేందుకు తగు ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

అలాగే కడెం ప్రాజెక్టు అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం పూర్తయ్యేలోపు గేట్లకు సంబంధించి ఏవైనా చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే పూర్తి చేయాలని తెలిపారు. ఇప్పటినుంచి గేట్ల మరమ్మత్తుల చర్యలు పూర్తిచేస్తే వర్షాకాలం ఎటువంటి ఇబ్బంది కలగదని తెలిపారు.

ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, ఇరిగేషన్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి:**

సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంగళవారం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను పూర్తిచేయాలని అన్నారు. సిఎంఆర్ కు సంబంధించిన వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. సిఎంఆర్ డెలివరీలో వెనుకబడిన మిల్లర్లు, ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. అన్ని మిల్లులలో, మిల్లులకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రికార్డుల నిర్వహణకు సంబంధించి అధికారులు, మిల్లర్లకు అవగాహన కల్పించాలని వివరించారు. సీఎంఆర్ ప్రక్రియలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యపు సంచులు ఉంచడానికి తగిన గోదాములు ఇతరత్రా ప్రదేశాలు అన్వేషించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీల ద్వారా ధాన్యపు సంచులను తరలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ధాన్యపు సంచులు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, రైస్ మిల్లర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**బాసర ఐఐఐటిలో విద్యార్థులకు నైపుణ్యాత్మక విద్యా బోధన అందించాలి:**

బాసర ఐఐఐటీలో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ ఐఐఐటి క్యాంపస్‌ను సందర్శించి, యూనివర్సిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి సంబంధించిన విభాగాలు, మొత్తం విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న విద్యా విధానం, అధ్యాపకుల వివరాలు, వసతి సౌకర్యాలు, సదుపాయాలు, విద్యార్థులు సాధించిన విజయాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, క్యాంపస్ విద్యార్థులను ప్రపంచంతో పోటీపడే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. విద్యా బోధనలో ఆధునిక, సులభతర పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధన సాగించాలని తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.
విద్యార్థులందరికీ ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యను అందించాలని పేర్కొన్నారు. నాణ్యమైన ఆహారం, సురక్షితమైన త్రాగునీరు అందించాలని ఆదేశించారు. యూనివర్సిటీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం యూనివర్సిటీ అధికారులు జిల్లా కలెక్టర్ ను, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్‌లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశంలో వర్సిటీ ఉపకులపతి గోవర్ధన్, డిఆర్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పవన్ చంద్ర, యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు

### ఫీల్డ్ స్థాయిలో సమన్వయం, అప్రమత్తతతో పనిచేయాలి - త్రాగునీటి సమస్యలపై తక్షణ స్పందన అవసరం

### డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ఖమ్మం, మే 05(ప్రజా కలం న్యూస్ )
వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, త్రాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయం ఉండాలని, ఫీల్డ్ స్థాయిలో అవసరమైన సమన్వయం చేసి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పీక్ సమ్మర్ సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఫీల్డ్‌లోనే ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలని, ఎంపీడీఓలు, ఎంపీఓలు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాసేవలో స్పందన అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. త్రాగునీటి సమస్యలు కేవలం ఆర్డబ్ల్యూఎస్ శాఖకు మాత్రమే సంబంధించినవి కావని, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో మే నెలలో త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశముండటంతో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పైప్‌లైన్ లీకేజీలు, నష్టాలను వెంటనే పరిష్కరించాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే తెలియజేయాలని సూచించారు. రోడ్డు పనుల సమయంలో పైప్‌లైన్ దెబ్బతిన్నట్లయితే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా ఖర్చు భరింపజేయాలని తెలిపారు. మండలాల వారీగా త్రాగునీటి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, మొదట మిషన్ భగీరథ నీరు ప్రజలకు చేరేలా చూడాలని, తదుపరి స్థానిక వనరులను వినియోగించాలని, అవసరమైతే బోర్వెల్ ఏర్పాటు చేయాలని, చివరిగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని దశలవారీ చర్యలు సూచించారు. ఎత్తైన గ్రామాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటినీ సరఫరా చేయాలని, సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన త్రాగునీటి నిధులను జెడ్పీ సీఈఓ సమన్వయంతో అవసరమైన చోట వినియోగించాలని సూచించారు. సరఫరా లేని ఇళ్లను గుర్తించి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. వేసవి కాలంలో వీధి జంతువులు, చిన్న పక్షులు కూడా నీటి కొరతను ఎదుర్కొంటా యని, గ్రామాలు, మున్సిపాలిటీలలో స్థానిక సంస్థలు చిన్న, చిన్న నీటి గుంతలు (వాటర్ పిట్స్) ఏర్పాటు చేసి వాటికి తగినంత నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఒఆర్ఎస్ ప్యాకెట్లను పోలీస్ ఎస్‌హెచ్‌ఓలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్‌స్ట్రోక్ బాధితుల వివరాలను సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తగిన ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. లేబర్ శాఖతో సమన్వయం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కోచింగ్ సెంటర్లు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు బయట నిద్రించకుండా అవగాహన కల్పించాలని, మార్కెట్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజా ప్రదేశాల్లో త్రాగునీరు, ఒఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, సిపిఓ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మిషన్ భగీరథ ఎస్ఈ, ఈఈ, ఎస్ఈ పి.హెచ్., గ్రౌండ్ వాటర్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఏపిడిలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గో రక్షణ చట్టం అమలు చేయటంలో ప్రభుత్వం విఫలం

### గోవులను కాపాడడంలో హిందూ సంఘాల కార్యకర్తల కృషి అభినందనీయం

### గోరక్షకుల పోరాటంలో అండగా నిలబడండి - అఖిల భారత గోసేవ ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణ గురుస్వామి

### గోవు విశ్వ మాత మన అందరి తల్లిగోవుల ఉనికిని కాపాడుకోవటం హిందువుల ప్రథమ కర్తవ్యం ప్రతి ఇంటిలో ఆవు ను పోషించాలి -జ్యోతిర్వాస్తు విద్యాపీఠం మహేశ్వర సిద్ధాంతి



హైదరాబాద్ : 'గో'రక్షణ చట్టం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని ప్రభుత్వం చేయని పని గోరక్షకులు చేస్తున్నారని అఖిల భారత 'గో'సేవ ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణ గురుస్వామి అన్నారు. సంగారెడ్డి జిల్లా పసల్వాడి లో శ్రీ జ్యోతిర్వాస్తు విద్యా పీఠం లో జరిగిన గోరక్ష సమ్మేళనములో అఖిల భారత గోసేవ ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణ గురుస్వామి ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం గో రక్షణ చట్టం అమలుచేయటం లో విఫలం అయిందన్నారు. గోవులను కాపాడుట కోసం అనేకమంది గోరక్షకులు, హిందూ సంఘాల కార్యకర్తలు నిరంతరం పనిచేస్తున్నారన్న సందర్భంగా గోరక్షకులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి అండగా నిలబడాల్సిన బాధ్యత నాయకులదన్నారు. గో రక్షకులకు కష్టం వచ్చినపుడు నేను ఉన్నాను అంటూ నాయకులు గోరక్షకుల పక్కన నిలవండి అదే వారికి కొండంత ధైర్యాని ఇస్తుందని అన్నారు. సమావేశాన్నిద్దేశించి జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వాహకులు మహేశ్వర సిద్ధాంతి మాట్లాడుతూ.. గోవు విశ్వమాత మన అందరి తల్లి అని అన్నారు. హిందువులు తల్లిగా భావించే గోమాతను కాపాడుకోవాలన్నారు. హిందువుల ఉనికి గోమాత మనుగడతో ముడిపడి ఉందని గోవుల ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువు పై ఉందన్నారు. ప్రతి ఇంటిలో ఒక ఆవును పెంచుకోవడం ద్వారా గోసంతతిని వృద్ధి చేయాలని సూచించారు. గోవు మానవాళికి ఎంతో మేలు చేస్తుందని మానవ మనుగడ గో ఆదారితమైనదని అన్నారు. విహెచ్ పి స్టేట్ కో కన్వీనర్ అడ్వకేట్ జిఎల్.నరసింహారావు మాట్లాడుతూ.. గో రక్షణ చట్టం ఆధారంగా గోవులను కాపాడమని ప్రభుత్వాన్ని కోరుతున్నా గోరక్షణ చట్టం అమలు చేయటంలో అలసత్వం వహిస్తుందన్నారు. కార్యకర్తలే స్వయంగా గోవులను రక్షించేందుకు నడుం బిగిస్తున్నారని అయితే గోవుల రక్షణలో కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేసులు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. గో రక్షకులు ఎటువంటి కేసులకు భయపడాల్సిన పనిలేదని తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.
విహెచ్ పి గో రక్ష ప్రముఖ్ సుభాష్ చందర్ మాట్లాడుతూ.. గో మాపియాదారులను అడ్డుకొంటాం అక్రమ రవాణా దారులకు అడ్డుకట్ట వేస్తాం ప్రభుత్వం గో రక్షణ చట్టం అమలు చేయటం కోసం పోరాటం చేస్తాం అన్నారు.
గోవుల ద్వారా లభించే గో ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ ఉపయోగించాలన్నారు. గో ఉత్పత్తుల తయారీలో ఆసక్తి గలవారికి అవసరమైన మెలుకువలు నేర్పిస్తామన్నారు. హిందూ రాజకీయ నాయకులు మారినప్పుడే హిందూ ధర్మం రక్షించబడుతుందని ఉద్ఘాటించారు.

## అసమానతల నిర్మూలనే జేయంఐ లక్ష్యం

### -సభ్యత్వ డ్రైవ్‌లో సామాజిక న్యాయం పట్ల అవగాహన పెంపు



మే 05 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /రాయపర్తి) సమాజంలో నెలకొన్న అసమానతలను పూర్తిగా నిర్మూలించి, సామాజిక న్యాయాన్ని స్థాపించడమే జేయంఐ (జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా) ప్రధాన లక్ష్యమని కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన జేఎంఐ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంస్థ కోఆర్డినేటర్ కనకారావు పరశు రాములు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ, సమాజంలో వర్గాల మధ్య ఉన్న తారతమ్యాలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. జేయంఐ సంస్థ సామాజిక సమానత్వం, న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తోందని, యువత ఈ ఉద్యమంలో భాగస్వాములుకావాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ద్వారా సంస్థ బలోపేతం అవుతుందని, సామాజిక మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. కోఆర్డినేటర్ పరశురాములు మాట్లాడుతూ,గ్రామ స్థాయి నుంచి సామాజిక న్యాయం కోసం పోరాటం ప్రారంభమవ్వాలని, ప్రతి వ్యక్తి తన బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సంస్థ చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన పెంచేందుకు ఇలాంటి సభ్యత్వ డ్రైవ్‌లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గాదె శ్రీనివాస్, తోడేటి అంజనేయులు,వడ్డూరి స్వామి, అయిత మల్లేష్, పోలేపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. సభలో పాల్గొన్న పలువురు సభ్యత్వ నమోదు చేసుకుని సంస్థ కార్యకలాపాలకు తమ మద్దతు తెలిపారు.

# మొక్కజొన్న పంట దగ్ధం..



మల్లాపూర్ మే 04 ( ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామ పరిధిలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో రైతు పండించిన మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. సుమారు 1.5 ఎకరాల్లో సాగు చేసిన పంట క్షణాల్లో మంటల్లో చిక్కుకుని బూడిదైంది.మంటలు చెలరేగిన వెంటనే రైతులు, స్థానికులు కలిసి వాటిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించినప్పటికీ, అప్పటికే భారీ నష్టం వాటిల్లింది. కోతకోసి అమ్మకానికి ఉన్న పంట కళ్లముందే కాలిపోవడంతో బాధిత రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీరు మున్నీరుగా విలపించాడు.ఈ అగ్ని ప్రమాదంతో సుమారు రూ.1.50 లక్షల వరకు ఆర్థిక నష్టం సంభవించినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ సంఘటన స్థలాన్ని సందర్శించి పంట నష్టాన్ని పరిశీలించారు.బాధిత రైతుకు ప్రభుత్వం తక్షణ నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## హనుమాన్ గుడి కి భూమిపూజ చేసిన ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్

మల్హర్, మే 5 ప్రజాకలం ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో సాయిబాబా ఆలయ సమీపాన శ్రీ ఆంజనేయ స్వామి



దేవాలయ నిర్మాణానికి మంగళవారం అత్యంత వైభవంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో హనుమాన్ జెండాను ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరి సహకారంతో ఈ దేవాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగామ లక్ష్మిరాజు , వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలిగేలా విరిగిన చెట్ల కొమ్మలను తొలగించండి

**- ఇంచార్జి కమిషనర్ శారదా దేవి**

తిరుపతి : గాలి, వానతో విరిగిన, ప్రమాధకరంగా ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులకు సూచించారు. నగరంలోని బైరాగిపట్టేడ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులతో పాటు గాలి, వానకు విరిగిన చెట్ల కొమ్మల తొలగింపును అధికారులతో కలసి పరిశీలించారు. విరిగి పోయి వేలాడుతున్న వాటితో పాటు, ప్రమాదకరంగా ఉన్న వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. రుతు పవనాల ప్రభావం వలన వర్షాలు రానున్నాయని ఈ లోపు ప్రధాన కాలువల్లో చెత్త, మట్టి తొలగించి, వర్షపు నీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అక్కడక్కడా పడిపోయి ఉన్న డ్రైనేజి కాలువలను గుర్తించి మరమ్మతులు చేయాలని తెలిపారు. నగరంలో పారిశుదధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని ఆరోగ్య శాఖ సిబ్బందికి సూచించారు. ఇంచార్జి కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డి.ఈ.మహేష్, ఏసీపీ పార్వతి ప్రియ, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## దర్శి సాయి నగర్లో భారీ కార్డన్ అండ్ సెర్చ్ దాడులు

**- 39 బైకులు, 1 ఆటో స్వాధీనం**

దర్శి : ప్రకాశం జిల్లా దర్శి పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్ ప్రాంతంలో పోలీసులు విస్తృతంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దర్శి, సంతమాగులూరు పోలీసులు సిబ్బంది సమన్వయంతో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ ఆపరేషన్లో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించి, సరైన పత్రాలు లేని 39 మోటార్ సైకిళ్లు మరియు 1 ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రాంతంలో నేరాల నియంత్రణ, అనుమానితుల కదలికలపై నిఘా పెంపు మరియు ప్రజల్లో భద్రతాభావం కల్పించడమే ఈ చర్యల ప్రధాన లక్ష్యంగా పోలీసులు తెలిపారు. ప్రజలు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని, అనుమానాస్పద కదలికలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ప్రకాశం జిల్లా పోలీసుల ఈ చర్యలు నేర నియంత్రణలో కీలకంగా నిలుస్తున్నాయి.

## జగిత్యాల జిల్లాలో రైతుల రాస్తారోకో

జగిత్యాల : జగిత్యాలలో రైతులు అందోళనకు దిగారు. తక్షణమే వరిధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కొడిమ్యాల మండలం పూడూర్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి రైతులు ధర్నా చేసారు. బస్తాకు ఏడు కిలోల కటింగ్ ఆపాలని కోరుతున్ఆరు. రైతుల అందోళనతో కరీంనగర్ – జగిత్యాల హైవే పై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. రైతులకు మద్దతుగా అందోళనలో బీఆరెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

పటాన్ చెరు : ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా నియోజకవర్గం వ్యాప్తంగా నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయం ఎదురుగా నూతనంగా నిర్మించ తలపెట్టిన కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 220 కి పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# జేబులు ఖాళీ చేస్తున్న క్యాబ్ దందా

హైదరాబాద్ : సామాన్యులు భాగ్యనగరంలో క్యాబ్‌లు, ఆటోల్లో ప్రయాణించాలంటే దడ పుట్టించే ధరలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రయాణికుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని అగ్రిగేటర్ సంస్థలు, డ్రైవర్లు అడ్డగోలుగా ఛార్జీలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఒక ప్రయాణికుడు ఒకే మార్గంలో తరచూగా ప్రయాణిస్తుంటే, సదరు యాప్ అల్గారిథమ్ దానిని విశ్లేషించి ధరను పెంచుతోంది. గతంలో రూ. 200 ఉన్న రూట్లలో ప్రస్తుతం రూ. 350 వరకు వసూలు చేస్తున్నారు. పీక్ అవర్స్‌లో ఒక్కో ప్రయాణంపై రూ. 200 నుండి రూ. 300 వరకు అదనంగా భారం పడుతోంది.గ్యాస్, డీజిల్ కొరత పేరుతో డ్రైవర్లు ప్రయాణికుల నుండి అదనపు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. క్యాబ్ బుక్ అయిన తర్వాత ఫోన్ చేసి గమ్యస్థానాన్ని అడిగి, ఎక్కువ ఇస్తేనే వస్తామని షరతులు విధిస్తున్నారు. తెల్లవారుజామున లేదా రాత్రి వేళల్లో రైల్వే స్టేషన్లు, ఎయిర్‌పోర్ట్‌లకు వెళ్లే వారిని లక్ష్యంగా చేసుకుని యాప్‌లో ఉన్న ధర కంటే రెండు రెట్లు ఎక్కువ వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఏసీ ఆన్ చేయడానికి కూడా అదనపు ఛార్జీలు డిమాండ్ చేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు.

ప్రయాణం ఖరారు చేసుకునే ముందు యాప్‌లో ధరను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి.

ధర విషయంలో డ్రైవర్లకు ముందే స్పష్టత ఇవ్వడం ద్వారా అదనపు వసూళ్లకు అవకాశం ఉండదు.

ఒకే యాప్‌పై ఆధారపడకుండా వేర్వేరు యాప్‌లను వాడటం వల్ల రాయితీలు పొందే వీలుంటుంది.

డ్రైవర్ అనుచితంగా ప్రవర్తిస్తే యాప్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా వారికి రేటింగ్ తగ్గుతుంది.

క్యాబ్‌ల అధిక ధరలపై స్పందించిన హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# జనాగ్రహసభ పేరుకు పీఎంవో ఆక్షేపణ

హైదరాబాద్ : దేశ ప్రధానిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్ర మోదీ తొలిసారిగా తెలంగాణ గడ్డపై అడుగుపెడుతున్నారు. ఈ నెల 10న జరగనున్న ఈ పర్యటన ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఒకవైపు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు.. మరోవైపు రాజకీయ వ్యూహప్రతివ్యూహాల మధ్య ఈ పర్యటన సాగుతోంది. అయితే, పర్యటనకు ముందే చోటుచేసుకున్న ఒక అనూహ్య పరిణామం రాష్ట్ర బీజేపీని ఇరకాటంలో పడేసింది.మే 10వ తేదీన హైదరాబాద్ చేరుకోనున్న ప్రధాని మోదీ, రాష్ట్ర రాజధానితో పాటు పరిసర ప్రాంతాలకు సంబంధించిన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు. రైల్వే లైన్ల విస్తరణ, జాతీయ రహదారుల నిర్మాణం, మరికొన్ని మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులను ఆయన ప్రారంభించనున్నారు. ప్రధాని హోదాలో వస్తున్న మోదీ పర్యటనను అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు బీజేపీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. ముఖ్యంగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తెలంగాణకు వస్తుండటంతో, ఈ పర్యటన ద్వారా రాష్ట్రంపై కేంద్రానికి ఉన్న చిత్తశుద్ధిని చాటిచెప్పాలని బీజేపీ నేతలు భావించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ లక్ష్యంగా ఈ పర్యటనను భారీ రాజకీయ వేదికగా మార్చుకోవాలని రాష్ట్ర బీజేపీ శాఖ వ్యూహం రచించింది. ఇందులో భాగంగా ప్రధాని పాల్గొనే బహిరంగ సభకు 'ప్రజాగ్రహ సభ' అని నామకరణం చేసింది. గత ప్రభుత్వాల వైఫల్యాలను, ప్రస్తుత ప్రభుత్వ లోపాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ పేరును ఖరారు చేశారు. అయితే, ఈ పేరుపై ప్రధానమంత్రి కార్యాలయం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అభివృద్ధి కార్యక్రమాలకు వస్తున్న ప్రధాని పాల్గొనే సభకు రాజకీయ సభలలాగా 'ప్రజాగ్రహ సభ' అనే పేరు పెట్టడం సముచితం కాదని పీఎంఓ స్పష్టం చేసింది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలతో ముడిపడి ఉన్న పర్యటనలో ఇటువంటి పేర్లు ప్రోటోకాల్ కు, సందర్భానికి విరుద్ధమని సూచించడంతో రాష్ట్ర బీజేపీ నేతలు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. పీఎంఓ ఆదేశాలతో చేసేదేమీ లేక 'ప్రజాగ్రహ సభ' అనే పేరును తక్షణమే ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు.పేరు మార్చినప్పటికీ, ప్రధాని మోదీ పర్యటన రాజకీయ ఉద్దేశం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది.

రాష్ట్రంలో బలపడుతున్న కాంగ్రెస్ కు అడ్డుకట్ట వేయడం, అదే సమయంలో కేడర్ లో నూతనోత్సాహాన్ని నింపడం మోదీ ప్రసంగం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. తెలంగాణ బీజేపీ నేతలు చెప్తున్న దాని ప్రకారం.. మోదీ తన ప్రసంగంలో రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులను వివరిస్తూనే, స్థానిక రాజకీయ పరిస్థితులపై తనదైన శైలిలో విమర్శలు చేసే అవకాశం ఉంది.

# మద్యం ధరలకు రెక్కలు




హైదరాబాద్ : తెలంగాణలో మద్యం ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు మద్యం ధరలు చివరిసారిగా 2023 మే నెలలో పెంచారు. ఆ తరువాత ఏడాదికిపైగా మద్యం ధరలు స్థిరంగా ఉండటంతో ప్రస్తుతం మరోసారి పెంపునకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మద్యం ధరల పెంపుపై ప్రభుత్వం నియమించిన కమిటీ డిస్టిలరీల ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. ఈ కమిటీలో ఆర్థిక, ఆమోదం, పరిశ్రమ శాఖల అధికారులు ఉన్నారు. ధరల పెంపునకు కారణాలు నివేదించనున్నారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులు, పన్నులు, రవాణా ఖర్చులు అధికమవడంతో ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఏ బ్రాండ్ పై ఎంత ధర ఉండనుంది అంటేమద్యం ధరలు గత రెండేళ్లుగా స్థిరంగా కొనసాగాయి. దీంతో డిస్టిలరీలు నష్టాలు చవిచూస్తున్నాయని తెలుపుతున్నారు. దీంతో వారి ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీకి నివేదించారు. దీనిపై కమిటీ పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా సాధారణ బ్రాండ్ ఫుల్ బాటిల్‌పై రూ.60, ప్రీమియం బ్రాండ్‌లపై రూ.100, హయ్యర్ కేటగిరీ బ్రాండ్‌లపై రూ.120 పెంపు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే డిస్టిలరీల నుంచి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగానే పెంపు ఉంటుందని సమాచారం. రెండేళ్లకోసారి జరిగే ధరల సవరణ ఈసారి ఆలస్యం అయ్యింది. కాబట్టి రెండు రోజుల్లోనే అధికారిక ప్రకటన వచ్చే సూచనలు ఉన్నాయి.ఈ ధరల పెంపు ప్రజల జీవితంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. మద్యంపై ఆసక్తి ఉన్నవారికి ఖర్చు ఎక్కువవుతుంది. అయితే ప్రభుత్వం దీని ద్వారా ఆదాయం పెంచుకోవాలని భావిస్తోంది. గతంలో కూడా ఇలాంటి పెంపులు జరిగాయి. ఈసారి పెంపు మేర తక్కువగా ఉంటే కూడా ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది.అధికారిక ప్రకటన తర్వాత బార్లు, వైన్సులల్లో కొత్త ధరలు అమలవుతాయి. డిస్ట్రిక్ట్‌ల వారీగా మార్కెటింగ్ విభాగం పరిశీలిస్తుంది. ప్రస్తుతం ఈ విషయంపై రాజకీయ చర్చలు జరుగుతున్నాయి. ప్రతిపక్షాలు దీన్ని విమర్శిస్తున్నాయి. మద్యం ధరల పెంపు రాష్ట్ర ఆర్థికాలకు ఎలా దోహదపడుతుందో చూడాలి.ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వం బీర్ల గరిష్ఠ చిల్లర ధర (ఓఖీఖ)పై సుమారు 15 శాతం పెంపు జారీ చేసింది. దీంతో లైట్ బీర్ దాదాపు రూ.150 నుంచి సుమారు రూ. 180కి పెరిగింది. స్ట్రాంగ్ బీర్ రూ.160 నుంచి దాదాపు రూ.190కి పెరిగింది. మరికొన్ని ప్రీమియం బ్రాండ్లలో ఒక్కో బీర్‌పై సగటున రూ.30 నుంచి 40 వరకు పెంచారు. అయితే మద్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో బీర్ల ధరలు పెరుగుతాయా..? చూడాలి.

# ట్రయిల్ రన్‌లో ఓపీ

హైదరాబాద్ : మెడికల్ సైన్సెస్ లో అవుట్ పేషెంట్ సేవలు ప్రారంభం కానున్నాయి. నెల రోజుల పాటు ట్రయల్ రన్ (ప్రయోగాత్మక నిర్వహణ)లో భాగంగా ఈ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ప్రయోగాత్మక దశలో భాగంగా ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఓపీ మరియు డయాగ్నోస్టిక్ (వ్యాధి నిర్ధారణ పరీక్షలు) సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ సమయంలో వచ్చే రోగులకు వైద్య పరీక్షలతో పాటు అవసరమైన ప్రాథమిక పరీక్షలు కూడా అక్కడే నిర్వహిస్తారు. ఈ నెల రోజుల ట్రయల్ రన్ ద్వారా ఆసుపత్రి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను గుర్తించి, భవిష్యత్తులో పూర్తిస్థాయి సేవలను ఎలాంటి ఆటంకాలు లేకుండా అందించాలని అధికారులు భావిస్తున్నారు.సాధారణ ప్రభుత్వాసుపత్రులకు భిన్నంగా టిమ్స్ సనత్‌నగర్‌లో 22 రకాల వైద్య విభాగాలు కొలువుదీరాయి. ఇందులో ప్రధానంగా ఏం ఉన్నాయంటే..

కార్డియాలజీ (గుండె సంబంధిత)

న్యూరాలజీ (నరాల సంబంధిత)

నెఫ్రాలజీ (కిడ్నీ సంబంధిత)

గ్యాస్ట్రో ఎంటరాలజీ

యూరాలజీ

జనరల్ మెడిసిన్ – జనరల్ సర్జరీ

ఈ కీలక విభాగాలతో పాటు మరికొన్ని సూపర్ స్పెషాలిటీ విభాగాలు కూడా ఈ ట్రయల్ రన్‌లో భాగం కానున్నాయి. ఇప్పటికే ఆయా విభాగాలకు అవసరమైన నిపుణులైన వైద్యులను, పారా మెడికల్ సిబ్బందిని ప్రభుత్వం అక్కడ నియమించింది.రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న ఓపీ సేవల కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని?. మందుల లభ్యత మరియు పరీక్షల నిర్వహణలో సమన్వయం ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నగరంలోని నాలుగు దిక్కులా టిమ్స్ ఆసుపత్రులను నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా సనత్‌నగర్ టిమ్స్ కీలక అడుగు వేసింది.

ఈ ఆసుపత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఉస్మానియా, నిమ్స్ వంటి ఆసుపత్రులపై ఒత్తిడి గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

## వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సర్పంచులు



మల్హర్, మే05 ప్రజాకలం ప్రతినిధి :

భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఇప్పలపల్లి, కొయ్యూరు, ఎడ్లపల్లి గ్రామాల్లో వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్ , కొండ రాజమ్మ, అబ్బినవేని లింగస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు దేవేందర్, లకావత్ సవేందర్, రమేష్, గ్రామ వార్డు సభ్యులు, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్లు కటకం శ్రీనివాస్, ఎడ్ల నారాయణ, మండల నాయకులు, సీఈఓ సంతోష్, ఏఈఓ అనూష, రైతులు, హమాలీలు పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొయ్యూరు లో హనుమాన్ స్వాములకు మహా అన్నప్రాసదం




మల్హర్, మే05 ప్రజాకలం ప్రతినిధి : మండలంలోని గాదంపల్లి హనుమత్సహిత దత్తాసహిత వారాహి ఆలయంలో హనుమాన్ దీక్షలో ఉన్న 60 మంది హనుమాన్ స్వాములకు కొయ్యూరు గ్రామానికి చెందిన చెందిన పీక రమేష్ – రాజేశ్వరి దంపతులు మంగళవారం 'మహా భిక్ష' ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారి నివాస ప్రాంతంలో వేడుక వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా హనుమాన్ మాలదారుల జైశ్రీరామ్, జై హనుమాన్ అనే నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో హనుమాన్ గురు స్వాములు రాజు, వెంకటేష్, మహేష్, తో పాటు మండల రాహుల్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని సుధాకర్ మత్స్యకారుడు మృతి

**-వర్ధన్నపేట మండలం ఫిరంగి గడ్డకు చెందిన మట్టపల్లి సుధాకర్ (45) రోడ్డు ప్రమాదంలో మృతి**

**-పూర్వపరాలు చేదిస్తున్న పోలీస్ అధికారులు**

మే 05 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్ /వర్ధన్నపేట)

ఈరోజు మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో సుధాకర్ తన ఇంటి నుండి బయలుదేరి ఇల్లంద గ్రామంలోని బంధువుల ఇంటికి వ్యక్తిగత పనిమీద వెళ్తున్నాడు. ఈ క్రమంలో AP 36 7098 నెంబర్ గల బజాజ్ సీడి 100 ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా, ఇల్లంద గ్రామ శివారులో లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది.దీంతో సుధాకర్ రోడ్డుపై పడిపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న పాల ప్యాకెట్లు అమ్మే వ్యక్తి గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వారు అక్కడికి చేరుకునేసరికి సుధాకర్ అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు.మృతుని కుమారుడు మట్టపల్లి అరవింద్ ఫిర్యాదు మేరకు వర్ధన్నపేట ఎస్సై ఎన్. సాయిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## మంత్రి పొంగులేటినీ కలిసిన డిసిసి సభ్యులు మామిండ్ల సురేష్

హనుమకొండ మే 5 ప్రజా కలం ప్రతినిధి



హనుమకొండ డీసీసీ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా మామిండ్ల సురేష్ వరంగల్ ఇన్చార్జి మంత్రి,రాష్ట్ర గృహ నిర్మాణ,రెవెన్యూ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి ఆశీస్సులు తీసుకున్న మామిండ్ల సురేష్‌ను,పార్టీకి మరింత సేవలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించాలని,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొంగులేటి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జైలులో క్రిశాంక్ ను పరామర్శించిన కేటీఆర్

సంగారెడ్డి : సంగారెడ్డి జైలులో కాంగ్రెస్ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల్లో నిర్బంధంలో ఉన్న మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మన్నె క్రిషాంక్ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్, కేపి వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలతో బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు పెడుతోందని తీవ్రంగా విమర్శించారు. మన్నె క్రిషాంక్ ఒక చదువుకున్న యువకుడు, న్యాయవాది, పీహెచ్డీ పట్టా పొందిన వ్యక్తి. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమంలో ముందుండి పోరాడిన ఆయన, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టీఎస్ఎండీసీ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించారు అని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తూ, ప్రజల ముందుకు తీసుకువస్తున్నందుకు క్రిషాంక్పై వరుసగా కేసులు నమోదు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. "నాలుగేళ్ల కంటే తక్కువ శిక్ష ఉన్న కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వాల్సిన పరిస్థితిలో, 12 రోజులుగా జైలులో పెట్టి 'హ్యాబిచ్యువల్ అఫెండర్'గా చూపించడం దుర్మార్గం"అని అన్నారు. వాటిలో ముఖ్యంగా.. మిస్ ఇంగ్లాండ్పై జరిగిన వేధింపుల ఘటనను సోషల్ మీడియాలో ప్రస్తావించినందుకు ఒక కేసు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, బినామీ కంపెనీల వ్యవహారాలను బయటపెట్టినందుకు మరో కేసు, కాంట్రాక్టుల కేటాయింపుల్లో అవినీతిని వెలుగులోకి తెచ్చినందుకు కేసులు, గ్రామీణ స్థాయిలో జరిగిన అన్యాయాలను ప్రశ్నించినందుకు కేసులు పెట్టారని పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం

### - గంభీరావుపేటలో అభివృద్ధి, సంక్షేమంపై మంత్రుల కీలక సమీక్ష







**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో సయ్యద్ అలీ ప్రజా కలం ప్రతినిధి సిరిసిల్ల,గంభీరావుపేట, మే 05:**

ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం, విద్యుత్ మరియు ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే అతిథులకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

రూ.30.05 కోట్లతో విద్యుత్ అభివృద్ధి జిల్లాలో 10 నూతన 33/11ఖఒ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన, ఒక సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం డిప్యూటీ సీఎం చేతుల మీదుగా జరిగింది. ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 25,785 మంది వినియోగదారులకు నేరుగా లబ్ధి చేకూరనుంది.

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. లారీల కొరత పేరుతో కొనుగోళ్లు నిలిపివేయరాదని, అవసరమైతే ప్రత్యామ్నాయ రవాణా వనరులు వినియోగించాలని సూచించా రు. రైతుల సంక్షేమమే ప్రాధాన్యమని స్పష్టం చేశారు.

విద్య, మౌలిక సదుపాయాలపై గడువు

అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో మరమ్మత్తులు జూన్ 15లోగా పూర్తి చేయాలని గడువు విధించారు. తాగు నీరు, రన్నింగ్ వాటర్ వంటి ప్రాథమిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రత్యేక దృష్టి

సిరిసిల్ల నేతన్నల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే రూ.300 కోట్ల బకాయిలు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీల తగ్గింపుపై చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

ఇందిరమ్మ ఇళ్ల పురోగతి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రతిభ చూపిన జిల్లా అధికారులను అభినందించారు. ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్ల మంజూరు చేసినట్లు తెలిపారు.

సంక్షేమ పథకాల అమలు

- 52 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- కోటి కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ
- ఉద్యోగుల జీతాలు ప్రతి నెల 1వ తేదీన చెల్లింపు
- 100 రోజుల్లో రూ.6000 కోట్ల బకాయిలు క్లియరెన్స్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తున్న అధికారులను ప్రభుత్వం అభినందిస్తుందని తెలిపారు.

పని చేయని అధికారులపై కూడా సమీక్ష ఉంటుందని హెచ్చరించారు.

మంత్రుల అభిప్రాయాలు

తుమ్మల నాగేశ్వరరావు జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని సూచించగా, శ్రీధర్ బాబు ప్రజా సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని అన్నారు. పొన్నం ప్రభాకర్ కార్మిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.

జిల్లా యంత్రాంగం హామీ

ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేస్తామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రత్యేక అధికారులను మండలాలకు నియమించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పారదర్శకతతో సంక్షేమ పథకాల అమలు

### అభివృద్ధి..సంక్షేమమే మా తొలి ప్రాధాన్యత.. పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి 226 మంది లబ్ధిదారులకు రెండు కోట్ల 26 లక్షల రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి..షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..

పటాన్ చేరు మే 5 (ప్రజా కలం) ప్రతిని

పటాన్చెరు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందిస్తూ పూర్తి పారదర్శక పాలన అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు మంగళవారం పటాన్చెరు లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. రామచంద్రాపురం, పటాన్చెరు, అమీన్పూర్ రెవెన్యూ మండలాల పరిధిలోని 226 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్



పథకాల ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అని విప్లవాత్మక పథకాన్ని పెట్టారని గుర్తు చేశారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ఆర్థిక అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు బీజేపీ దే..

హైదరాబాద్ : ఈ నెల 10 న జరగబోయే ప్రధాని మోదీ బహిరంగ సభ విజయవంతం చేయాలని భాజాపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపు నిచ్చారు. రెండు లక్షల మంది ప్రజలతో బహిరంగ సభకు సన్నాహాలు చేస్తున్నాము. దేశంలో మార్పు జరుగుతుంది..మోదీ రాకతో తెలంగాణ లో పెను మార్పులు రానున్నాయి.. భాజాపా శకం ప్రారంభం కానుంది. పశ్చిమ బెంగాల్ లో భాజాపా గెలుపు దిశగా వెళ్తుండడం శుభ పరిణామం. ఎన్నికల ప్రచారంలోనే భాజపా స్పష్టమైన ఆధిక్యం సాధిస్తుందని చెప్పామని అన్నారు. మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ లో ఎన్నికల అనంతరం మరోసారి మోదీ అడుగుపెట్టనున్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాజపా కు వచ్చిన ఫలితాలు చూస్తుంటే ఇదే తెలంగాణలో పునరావృతం అవుతుందని అనుకుంటున్నాము. బెంగాల్,అస్సాం రాష్ట్రాల్లో భాజపా ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తుంది. కేరళ,తమిళనాడు లో ఆశించిన ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్రాల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉంది. తెలంగాణలో 7 వేల కోట్లతో అభివృద్ధి చేయను న్నారు. రాబోయే హైదరాబాద్ తో పాటు మరో రెండు కార్పొరేషన్ లలో భాజాపా విజయం సాధించేందుకు కృషి చేస్తున్నాం. భవిష్యత్తు భాజపా పార్టీదే అని అన్నారు.

## తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ప్రణాళిక

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి - జలమండలి అధికారులతో సమీక్ష..



పటాన్ చేరు మే 5 (ప్రజా కలం )ప్రతినిధి

పటాన్చెరు ప్రస్తుత వేసవి కాలంలో కాలనీలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను సమీక్షించాలని జలమండలి అధికారులకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని కాంప కార్యాలయంలో అమీన్పూర్ సర్కిల్, పటాన్చెరు సర్కిల్ జలమండలి అధికారులతో తాగునీటి పంపిణీ పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆటంకాలు లేకుండా తాగునీరు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. సరిపడ నీరు అందించలేని పక్షంలో.. నూతన బోర్లు వేయడంతో పాటు.. ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని ఆదేశించారు. నూతన కాలనీలకు సైతం మంచినీటి సరఫరా అందించేందుకు పైపులైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఈ అంశంపై జలమండలి అండి అశోక్ రెడ్డితో సైతం చర్చించడం జరిగిందని గుర్తు చేశారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సరఫరా తీరుపై సమీక్షించాలని కోరారు. మంచినీటి పంపిణీ పై ప్రజల నుండి ఫిర్యాదులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు. పాడైన బోర్లు, పైపులైన్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఇందుకు అధికారులు స్పందిస్తూ..ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. అవసరమైన చోట కొత్త బోర్లు త్రవ్వడం, నిల్వ ట్యాంకుల శుభ్రపరిచే పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ సమావేశంలో జలమండలి డీజీఎం లు శివకుమార్, శ్రీనివాసరావు, మేనేజర్లు ప్రవీణ్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు జీతాలు వెంటనే చెల్లించాలి

### జీతాలు లేక ఆశ వర్కర్ల ఇబ్బందులు

### సిఐటియు కందుకూరు మండల్ కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్

మహేశ్వరం, మే 05, (ప్రజా కలం)

ఆశ వర్కర్లకు జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు కందుకూరు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ అన్నారు.ఆశ వర్కర్లకు జీతాలు రాక రెండు నెలలు అవుతుందని కందుకూర్ రాచులురు లేమూర్ పీహెచ్‌సిల ముందు సిఐటియు కందుకూరు మండల్ కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నాలు చేయడం జరిగింది. అనంతరం మెడికల్ ఆఫీసర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు మార్చ్ ఏప్రిల్ 2 నెలల పారితోషకాలు ఇప్పటివరకు రాలేదు రెండు నెలల పారిదోషకాలు రాక ఆశ వర్కర్లు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండాకాలంలో పెళ్లిళ్లు ఫంక్షనాలు చాలా ఉన్నాయి. వీటి అవసరాల కోసం ఆశ వర్కర్లు అప్పులు చేయాల్సి వస్తుంది . ఈ ఎం ఐ లు కట్టలేక ఆశాలు అల్లాడుతున్నారు. ఆశాలకు ఆర్థిక ఇబ్బందులను రాష్ట్రప్రభుత్వం అర్థం చేసుకొని వెంటనే రెండు నెలల పారితోషకాలు చెల్లించాలని ప్రతి నెల ఒకట వతేదీన పారతోషకాలు ఇచ్చే విధంగా చూడాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలు నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందినవారు ఆదిత్యకులు ఉన్నారు నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధం సౌకర్యాలు లేఖ అనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కనీసం గ్యారెంటీ ఫిక్స్ వేతనం కూడా ఇప్పటివరకు ప్రభుత్వం నిర్ణయం చేయలేదు.ఆశా వర్కర్లు సమస్యలు పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు 15 రోజుల రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లకు నిరవాదిక సమ్మె చేశారు ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది అనంతరం వచ్చిన అసెంబ్లీలో



ఎన్నికల సందర్భంగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశ వర్కర్లకు వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది. ఈ కాలంలో కూడా రాష్ట్రప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందే అయినా నీటికి వేతనాలు పెంచలేదు 50 లక్షల ఇన్సూరెన్స్ 50000 మట్టి ఖర్చులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చిన ఇంకా అమలు చేయడం లేదు పిఆర్సి ఏరియర్స్ పెండింగ్ లో ఉన్న లెప్రస్ డబ్బులు పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయి అవి వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కనీస వేతనం ఆశ వర్గాలకు 18000 పిక్స్ డే వేతనం ఇవ్వాలని ఆశాలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన 1500 పారితోషకాలు వెంటనే ఇవ్వాలని ఆశా వర్కర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు రాయి కంటి శేఖర్ ఆశా వర్కర్స్ మండల అధ్యక్షులు అండాలు ఉపాధ్యక్షులు సంధ్య ఐలమ్మ చంద్రకళ ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులారా! ప్రైవేట్ మిల్లర్ల దగ్గరకు వెళ్ళి మోసపోకండి

### రైతులకు టీ జి ఐఐ సి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సూచన సదాశివపేట, కొండాపూర్ మండలాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి, ప్రతినిధి, మే 5: (ప్రజా కలం):

సంగారెడ్డి జిల్లా లోని సదాశివపేట, కొండాపూర్ మండలాల్లో మంగళవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు. సదాశివపేట పట్టణం లోని మార్కెట్ కమిటీ లో , సదాశివపేట మండలం లో నందికంది,



కొండాపూర్ మండలం లోని మారేపల్లి, కొండాపూర్, తేర్పోల్, గొల్లపల్లి, మాల్కాపూర్ లలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రైవేట్ మిల్లర్ల దగ్గరకు వెళ్ళి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. పిఎసిఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో సన్న బియ్యం అమ్మితే క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేని నర్సింహ రెడ్డి, వైస్ చైర్మన్ కంది కృష్ణ, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సిద్దన్న , వ్యవసాయ శాఖ అధికారులు, ఆయా మండలాల తహశీల్దార్ లు పాల్గొన్నారు.

## క్యాసారంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

### - ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత

గజ్వేల్:05 మే 2026 (ప్రజా కలం ప్రతినిధి ): గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు క్యాసారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కవితకి గ్రామస్థులు, గౌడ సంఘం నాయకులు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతం.అమ్మవారి కృపాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. తెలంగాణ రక్షణ సేనపై ఎల్లమ్మ తల్లి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజా సేవలో తమ సంస్థ మరిన్ని అడుగులు ముందుకు వేయాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు,స్థానిక వార్డు సభ్యులు, భక్తులు, తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహేశ్వరంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- రాత్రి వేళల్లో దర్జాగా అక్రమ మట్టి దందా
- అసైన్డ్ భూముల అడ్డగా మట్టి తవ్వకాలు
- కోట్ల విలువచేసే మట్టి తరలింపు ప్రభుత్వ ఆదాయానికి గండి
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు పోలీసులు..
- మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్





మహేశ్వరం, మే 5, (ప్రజా కలం)

మహేశ్వరం మండల పరిధిలోని దుబ్బచర్ల, ఎన్టీఆర్ తండా, కొత్త తండా, గంగారం, ఉప్పుగడ్డ తండా, కావలోని భాయ్ తండా సమీపంలోని అసైన్డ్ భూములలో ప్రతిరోజు అర్ధ రాత్రిలో మట్టి మాఫియా యదేచ్చగా మట్టి దందాలను నడుపుతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో మట్టి దందాను నిర్వహిస్తుంటే అధికారులు, పోలీసులు పట్టించుకోకపోవడంపై ప్రజలు, రైతులు అసహనం వ్యక్తపరుస్తున్నారు. రాత్రి నమయంలో మట్టి టిప్పర్ల నడుపుతుంటే పోలీస్, పెట్రోలింగ్ ఎస్ ఓ టి నిఘా సంస్థలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇంత పెద్ద పెద్ద ఎత్తున నడుపుతుంటే చూసి చూడనట్లు అధికారులు వ్యవహరించడంతో మట్టి దందా వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారనే సందేహాలు కలుగుతున్నాయి. ఉప్పుగడ్డ తండా, కావలోని భాయి తండా అసైన్డ్ భూములలో ప్రతిరోజు వందల కొద్ది మట్టి టిప్పర్లు తిరుగుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసైన్డ్ భూములలో పెద్ద ఎత్తున మట్టి దందాలు జరుగుతున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని విక్రయిస్తున్నారు. అసైన్డ్ భూములను అడ్డగా మార్చుకొని మట్టి తవ్వకాలను జోరుగా నడిపిస్తున్న వ్యాపారస్తులు. రాత్రి 9,10 గంటల సమయంలో భారీ వాహనంలో హిటాచ్ లను అసైన్డ్ భూములకు తరలించటం జరుగుతుంది. ఉదయం 6 గంటల లోపు తిరిగి భారీ వాహనం ద్వారా హిటాచిలను తరలించడం ఆనవాయితిగా జరుగుతుంది. కోట్లకు కోట్ల విలువ చేసి మట్టిని తరలిస్తున్న అధికారులు, పోలీసులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారనే సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాత్రిపూట భారీ టిప్పర్లతో మట్టి వ్యాపారాలను నడుపుతున్నారని అంటున్నారు. ఉప్పుగడ్డ తండా, కావలోని భాయ్ తండా, మన్ సాన్ పల్లి, దుబ్బచెర్ల, పెండ్యాల గ్రామస్తులు మట్టి టిప్పర్ల శబ్దాలతో రాత్రిపూట బెంబేలెత్తిపోతున్నారు. వ్యాపారస్తులు వారి ధన బలంతో అధికారులను లో బరుచుకొని మట్టి వ్యాపారాలను కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో ధ్వని, వాయు కాలుష్యంతో తండా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు కఠినంగా వ్యవహరిస్తేనే ఈ మట్టి దందాకు బ్రేకులు వేయవచ్చని ప్రజలు విశ్వసిస్తున్నారు.

విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటం
తాసిల్దార్ చిన్న అప్పలనాయుడు

అసైన్డ్ భూములలో మట్టిని విక్రయించిన అక్రమంగా అమ్మకాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటాం. అసైన్డ్ భూములలో మట్టి వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేస్తాము. సదరు వ్యాపారస్తులపై రెవెన్యూ చట్ట ప్రకారం శిక్షిస్తాం..



## ఔదార్యం చాటుకున్న పదోతరగతి మిత్రులు

గజ్వేల్ :05 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో అనారోగ్యంతో అకాల మరణం పొందిన పదోతరగతి స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి సాటి పూర్వ విద్యార్థి మిత్రులు. గ్రామానికి చెందిన సాకలి శివకుమార్ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం



చెందారు. విషయం తెలుసుకున్న 2001-02పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ 15,000 సేకరించిన నగదును మృతుని పిల్లల పేరు మీదు పోస్ట్ ఆఫీస్ లో జమ చేసి ధ్రువపత్రాలను మంగళవారం మృతుని భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్ పలువురు స్నేహితులు మాట్లాడుతూ. ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. మిత్రుడు సాకలి శివకుమార్ కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్భ,వాని లింగం,ఎర్ర భూపతి,నాగ స్వామి మందస్వామి,సంపత్ కుమార్,కొత్తపల్లి బాల్ రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్ రాద్ధాంతం

### రైతు ప్రభుత్వంలో అన్నదాతకు ఇబ్బంది రానివ్వం
### రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచాం
### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, మే 05,(ప్రజా కలం)

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కొనుగోళ్ల



కేంద్రాల వద్ద రాజకీయం, రాద్దాంతం చేస్తూ అన్నదాతలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం, కందుకూరు మండలాల వ్యవసాయ అధికారులతో కిచ్చెన్నగారు మాట్లాడారు. అకాల వర్షాలు వచ్చినా.. ప్రతీ గింజ కొనేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. అవసరమైతే కాంగ్రెస్ నాయకులు కూడా కొనుగోలు కేంద్రాల పరిశీలించి రైతులకు ఇబ్బందులు రాకుండా అండగా ఉండాలని సూచించారు. వేసవి తాపంతో అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా సహాయం చేయాలని చెప్పారు.రైతులకు ఏకకాలంలో రుణాలు మాఫీ చేశామని.. బోనస్ ఇస్తున్నా... సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర చేస్తున్నారని కె ఎల్ ఆర్ ఆరోపించారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతు రుణాలను మాఫీ చేయలేదు... అన్నదాతలను పట్టించుకోలేదని మండిపడ్డారు. ఏం మోఖం పెట్టుకుని కొనుగోలు కేంద్రాల వద్దకు వస్తున్నారని లక్ష్మారెడ్డి ప్రశ్నించారు.

## జైలులో క్రిశాంక్ ను పరామర్శించిన కేటీఆర్

సంగారెడ్డి : సంగారెడ్డి జైలులో కాంగ్రెస్ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల్లో నిర్బంధంలో ఉన్న మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మన్నె క్రిషాంక్ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్, కేపి వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలతో బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు పెడుతోందని తీవ్రంగా విమర్శించారు. మన్నె క్రిషాంక్ ఒక చదువుకున్న యువకుడు, న్యాయవాది, పీహెచ్డీ పట్టా పొందిన వ్యక్తి. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమంలో ముందుండి పోరాడిన ఆయన, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టీఎస్ఎండీసీ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించారు అని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తూ, ప్రజల ముందుకు తీసుకువస్తున్నందుకు క్రిషాంక్పై వరుసగా కేసులు నమోదు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. “నాలుగేళ్ల కంటే తక్కువ శిక్ష ఉన్న కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వాల్సిన పరిస్థితిలో, 12 రోజులుగా జైలులో పెట్టి ‘హ్యాబిచ్యువల్ అఫెండర్’గా చూపించడం దుర్మార్గం” అని అన్నారు. కేటీఆర్ వివరించిన ప్రకారం, క్రిషాంక్పై సుమారు 35 కేసులు నమోదు చేయబడ్డాయి. వాటిలో ముఖ్యంగా.. మిస్ ఇంగ్లాండ్పై జరిగిన వేధింపుల ఘటనను సోషల్ మీడియాలో ప్రస్తావించినందుకు ఒక కేసు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, బినామీ కంపెనీల వ్యవహారాలను బయటపెట్టినందుకు మరో కేసు, కాంట్రాక్టుల కేటాయింపుల్లో అవినీతిని వెలుగులోకి తెచ్చినందుకు కేసులు, గ్రామీణ స్థాయిలో జరిగిన అన్యాయాలను ప్రశ్నించినందుకు కేసులు పెట్టారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న నేరాలపై ప్రభుత్వం దృష్టి పెట్టకుండా, సోషల్ మీడియా పోస్టులపై కేసులు పెట్టడంలోనే బిజీగా ఉందని కేటీఆర్ విమర్శించారు. “కరీంనగర్లో పగటిపూట కాల్పులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించలేదు. కానీ ఎవరు ట్వీట్ చేశారు అన్నదానిపై మాత్రం అప్రమత్తంగా ఉంది” అని అన్నారు.

## పాలమూరు నుంచే తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవితమ్మ తొలి అడుగు

### కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై గళమెత్తనున్న టీఆర్ఎస్ అధినేత్రి
### 8న రంగా రెడ్డి జిల్లా చౌదరిగూడెం వద్ద పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ
### రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి



మహేశ్వరం, మే 05,(ప్రజా కలం)

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని స్థాపించిన తర్వాత ఆ పార్టీ అధినేత్రి, ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవిత పాలమూరు గడ్డ మీది నుంచే రాజకీయంగా మొదటి అడుగు వేయనున్నారని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ స్థాపించిన తర్వాత జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ముందుకు సాగుతానని ప్రకటించిన కల్వకుంట్ల కవితమ్మ అన్నట్టుగానే ఈనెల 8న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి కృష్ణా జలాల సాధనకు శంఖారావం పూరించనున్నారని అబ్నారు. 8న ఉదయం జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని కవితమ్మ అదే రోజు సాయంత్రం పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రతిపాదించిన కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద నిర్వహించే సభలో పాల్గొని ప్రసంగిస్తారు అని తెలియజేశారు. తెలంగాణ రాక్షన సేన (టీఆర్ఎస్) పార్టీ స్థాపించిన తర్వాత తన మొదటి ప్రాధాన్యతగా కృష్ణా జలాల సాధనకు శ్రీకారం చుట్టారని. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ వెనుకబడి ఉండటానికి పాలకుల లోపభూయిష్ట విధానాలే కారణమని పలు వేదికలపై నుంచి కవితమ్మ స్పష్టం చేశారని అన్నారు. కృష్ణా, గోదావరి నీళ్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మన బీళ్లకు మళ్లించుకునేందుకు తమ వద్ద స్పష్టమైన విధానాలు ఉన్నాయని కూడా వారు ప్రకటించారు. ఈ క్రమంలోనే కృష్ణా నీళ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటించే దిశగా అడుగులు వేస్తున్నారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదట శంకుస్థాపన చేసిన పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టు 11 ఏళ్లు గడిచిన తర్వాత కూడా 50 పనులు పూర్తి చేయకపోవడంపై “జనంబాట” కార్యక్రమంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రాజెక్టుకు సత్వర అనుమతులు సాధించడంతో పాటు పనులు వేగంగా పూర్తి చేయించడానికి ఉద్యమ ప్రణాళిక ప్రకటించే దిశగా కవిత్మ అడుగులు వేస్తున్నారని తెలంగాణకు హక్కుగా దక్కే ప్రతి చుక్క నీటిని మన బీడు భూములకు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు అని పాండురంగా రెడ్డి అన్నారు.

## తేమ శాతం వచ్చిన తర్వాతనే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి: కలెక్టర్ హైమావతి.

సిద్దిపేట ప్రజాకలం మే 05.

రైతులు వరి ధాన్యాన్ని తేమ శాతం వచ్చిన తర్వాతనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, వ్యవసాయ క్షేత్రాల వద్దనే సరిగ్గా ఆరబెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. వ్యవసాయ మార్కెట్లో ధాన్యం ఆరబెట్టడం వల్ల అకాల వర్షాల కారణంగా భారీ నష్టం వాటిల్లే అవకాశముందని ఆమె హెచ్చరించారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మక్కలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని వ్యవసాయ మార్కెట్లతో పాటు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో, రైతులు తమ పొలాల్లోనే ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టి తేమ శాతం వచ్చిన తర్వాత మాత్రమే తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ మార్కెట్లో మక్కలు, వరి ధాన్యానికి తగిన స్థలం లేకపోవడంతో రైతులు తమకు సమీపంలోని గ్రామాల కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. మార్కెట్ ప్రాంగణంలో ధాన్యం ఆరబెట్టడం వలన అకాల వర్షాలతో భారీ నష్టం సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. మక్కలను మాత్రం వ్యవసాయ మార్కెట్లోనే కొనుగోలు చేస్తామని చెప్పారు. మక్కల విభాగంలో వరి ధాన్యాన్ని పోయరాదని, అలాగే ఏఎంసీ పరిధిలోని పల్లపు ప్రాంతాల్లో ధాన్యం ఆరబెట్టకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ సూచనలను కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. తేమ శాతం వచ్చిన ధాన్యం లిఫ్టింగ్కు సిద్ధంగా ఉందని రైతులు తెలపడంతో, వెంటనే డీఎం సివిల్ సప్లై అధికారులకు ఫోన్ చేసి అవసరమైన లారీలను పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి, ఏఎంసీ ఛైర్మన్ తిరుపతి రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రాంతం సస్యశ్యామలం కావాలి.

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.



సిద్దిపేట ప్రజాకలం మే 05.

ఏ కష్టం వచ్చినా ఎల్లమ్మ తల్లిని మొక్కుకుంటామని, అమ్మ ఆశీస్సులతో ఈ ప్రాంతం ఎల్లప్పుడూ సస్యశ్యామలంగా మారి సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా పండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భక్తి విశ్వాసాలతో ఎల్లమ్మ తల్లిని ప్రార్థిస్తే అమ్మవారి కృపతో కోరికలు నెరవేరుతాయని తెలిపారు. ఆధ్యాత్మిక వైభవానికి నిదర్శనంగా నిలుస్తున్న ఈ మహోత్సవాలను ఘనంగా నిర్వహించిన గౌడ సంఘం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాయపోల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, ఉపాధ్యక్షుడు కర్నాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి యాదగిరి, బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకుడు రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, గౌడ సంఘం నాయకులు సత్యనారాయణ గౌడ్, నాగుల్ గౌడ్, కృష్ణ గౌడ్, మహేష్ గౌడ్, మండల నాయకులు రాజారాం, మధు, దాసరి బుజ్జి, రాజనర్సు, మల్లేశం, మంద స్వామి, టెంకంపేట మాజీ సర్పంచ్ తిరుపతి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## మద్యం వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చిన జాన్వీ కపూర్

బాలీవుడ్ యువ నటి జాన్వీ కపూర్ ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో .. కొన్ని మీడియా వర్గాల్లో తీవ్ర దుమారం రేపాయి. తన జీవితంలోని ఒక బాధాకరమైన సంఘటన తర్వాత అప్పుడప్పుడు మద్యం సేవించేదాన్నని జాన్వీ చెప్పిన మాటలను కొన్ని మీడియా సంస్థలు తనకు మద్యం అలవాటు ఉందంటూ తప్పుగా చిత్రీకరించాయి. ముఖ్యంగా జాతీయ స్థాయి వెబ్ సైట్లలో ఈ కథనాలు రావడంతో అది ప్రాంతీయ వైబ్ సైట్లలోను వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో జాన్వీ మద్దతు ఇస్తున్న ఆఫ్ ది రాక్స్ & అమాహా- అనే మద్యపాన వ్యసన విముక్తి సంస్థ ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ.. జాన్వీ వ్యాఖ్యలను క్లిక్ బైట్ కోసం తప్పుగా ఉపయోగించుకోవద్దని హెచ్చరించింది. ఈ ప్రకటనను జాన్వీ కపూర్ తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేస్తూ.. అసలు విషయాన్ని స్పష్టం చేశారు. జాన్వీ ఒక సంరక్షకురాలిగా, సామాజిక బాధ్యత గల వ్యక్తిగా మాత్రమే ఈ అవగాహన కార్యక్రమంలో భాగస్వామి అయ్యారని ఆ సంస్థ పేర్కొంది. జాన్వీకి వ్యక్తిగతంగా ఎలాంటి వ్యసనం లేదా మద్యపాన అలవాటు కారణంగా సమస్యలు లేవని.. తను కేవలం ఒక బాధాకరమైన సమయంలో కలిగిన భావాలను షేర్ చేసుకున్నారని వివరించారు. ఇటువంటి తప్పుడు కథనాలు వ్యసనంతో పోరాడుతున్న వారి అనుభవాలను అవమానించడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ఆ పాడ్‌కాస్ట్‌లో జాన్వీ ఏమన్నారంటే.. తన జీవితంలో ఒక విషాదం జరిగినప్పుడు.. ఆ బాధ నుండి బయటపడటానికి నేను మద్యం సేవించాలి అని భావించానని.. ఆ సమయంలో అరుదుగా సేవించానని మాత్రమే చెప్పారు. అయితే తాను ఎప్పుడూ దానికి బానిస కాలేదని స్పష్టం చేశారు. మద్యం సేవించిన మరుసటి రోజు కలిగే హ్యాంగోవర్ .. తన శరీరంలో వచ్చే మార్పులు తనకు నచ్చలేదని.. పైగా ఆ వాసన తన జీవితంలో వ్యసనంతో పోరాడిన వ్యక్తులను గుర్తు చేయడంతో.. తక్షణమే ఆ అలవాటును పక్కన పెట్టేశానని జాన్వీ వివరించారు. అయితే జాన్వీ చెప్పిన మాటలను తప్పుడు అర్థంలోకి అనువర్తించి.. కొన్ని హిందీ వెబ్ సైట్లు, మీడియా సంస్థలు జాన్వీకి ఆల్కహాల్ లేనిదే నిదుర పట్టదు! అనే కోణంలో ప్రచారం చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే మీడియా సంస్థలు, డిజిటల్ వేదికలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని.. వ్యసనం వంటి సున్నితమైన అంశాల గురించి మాట్లాడేటప్పుడు వాస్తవాలను వక్రీకరించకూడదని ఈ ప్రకటనలో సదరు సంస్థ కోరింది. తప్పుడు సమాచారం సమాజానికి హానికరం.. ఇది వ్యసన విముక్తి కోసం పోరాడుతున్న కమ్యూనిటీని అగౌరవపరచడమేనని సంస్థ నొక్కి చెప్పింది. క్లిక్ బైట్ (షార్ట్ న్యూస్ వంటివి.. టీజ్ చేసేవి) వార్తల కోసం ఒక మంచి ఉద్దేశంతో సాగుతున్న సంభాషణను తప్పుదోవ పట్టించవద్దని వారు విజ్ఞప్తి చేశారు. సినిమా కెరీర్ విషయానికొస్తే... జాన్వీ కపూర్ హిందీ చిత్రసీమలో సత్తా చాటి టాలీవుడ్ కోలీవుడ్ లోను బిజీ అవుతున్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ సరసన దేవరలో అద్భుత నట ప్రదర్శనతో జాన్వీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన పెద్ది చిత్రంలో నటిస్తున్నారు. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ చిత్రం 2026 జూన్ 6న విడుదల కానుంది.


## నెమలిలా మెరిసిపోతున్న 'ఇస్మార్ట్ బ్యూటీ'..




సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నభా నటేష్, తాజాగా తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో నెటిజన్ల మనసు దోచుకుంటోంది. "కలలోంచి ఒక నెమలిలా నిద్రలేచాను" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. గ్రీన్ కలర్ శారీలో నభా ఇస్మార్ట్ లుక్ చూసి అభిమానులు ఫిదా అయిపోతున్నారు. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, చేతిలో ఉన్న భారీ ప్రాజెక్టులతో ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద గట్టిగా కొట్టేలా కనిపిస్తోంది ఈ కన్నడ కస్తూరి. ఈ ఫోటోషూట్ కోసం ప్రముఖ బ్రాండ్ 'సుత' కి చెందిన ఆలివ్ గ్రీన్ మల్మల్ కాటన్ శారీని ఎంచుకుంది. ఈ చీరపై ఉన్న మెరిసే సీక్విన్స్, పల్లుకు ఉన్న ట్రెడిషనల్ టాసెల్స్ ఆమెకు ఒక క్లాసిక్ లుక్‌ని ఇచ్చాయి. ప్రముఖ స్టైలిస్ట్ మనోజ్ఞ గొల్లపూడి డిజైన్ చేసిన ఈ అవుట్‌ఫిట్‌లో నభా నిజంగానే ఒకగ్రీన్ నెమలిలా మెరిసిపోతోంది. సింపుల్ మేకప్, ఆకర్షణీయమైన కళ్లతో నభా ఇస్తున్న పోజులు కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తున్నాయి.

## రష్మిక బాటలో శ్రీలీల.. వర్కౌట్ అవుతుందా?

ఒకప్పుడు హీరోయిన్స్ అంటే కేవలం గ్లామర్ పాత్రలకు లేదా హీరోని కాపాడడం, హీరోని ప్రేమించడం, హీరో కోసం త్యాగం చేయడం ఇలాంటి పాత్రలలోనే ఎక్కువగా నటించేవారు. కానీ కాలం మారుతోంది. ప్రేక్షకుడిలో అభిరుచులు మారుతున్నాయి. అందుకే హీరోయిన్స్ కూడా హీరోలకు తగ్గట్టుగా లేదా వారికి ధీటుగా వైవిధ్య భరితమైన కథలను ఎంచుకుంటూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఇక అలాంటి వారిలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పేరు రష్మిక. ఒకప్పుడు కేవలం హీరోయిన్ గా ప్రేక్షకులను అలరించిన ఈమె.. ఆ తర్వాత కాలంలో విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ తనలోని నటన విశ్వరూపాన్ని చూపించి అందరిని ఆశ్చర్యపరిచింది. పేరుకే కన్నడ బ్యూటీ అయిన నేడు పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపును సొంతం చేసుకుంటూ స్టార్ హీరోల రికార్డులను సైతం చెరిపి వేస్తూ అందరిని ఆశ్చర్యపరిచింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పుడు ఈమె బాటలోనే మరో యంగ్ కన్నడ బ్యూటీ కూడా నడవాలని ఆశ పడుతోంది. సరైన ఛాన్స్ వస్తే తనను తాను నిరూపించుకుంటానని చెబుతోంది. ఆమె ఎవరో కాదు యంగ్ బ్యూటీ శ్రీ లీల.. పెళ్లి సందణ సినిమా ద్వారా వెండితెరకు పరిచయమైన ఈమె.. ఆ తర్వాత ధమాకా సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ హీరోయిన్గా పేరు సొంతం చేసుకుంది. ఆ తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది కానీ అనుకున్నంత స్థాయిలో గుర్తింపు అయితే రావడం లేదు. అందులో భాగంగానే తెలుగులో నటించిన రాబిన్ హుడ్, మాస్ జాతర, రీసెంట్గా వచ్చిన ఉస్తాద్ భగత్ సింగ్ వంటి చిత్రాలు పూర్తిగా నిరాశ పరచడంతో అవకాశాలు కూడా దాదాపు తగ్గిపోయాయనే చెప్పాలి. అందుకే ప్రస్తుతం తమిళ చిత్రాలపై శ్రీ లీల దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది ఇకపోతే శ్రీ లీల తమిళంలో నటించిన తొలి సినిమా పరాశక్తి . ఈ సినిమా విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ మంచి గుర్తింపు లభించింది. ఇక అందుకే కోలీవుడ్ లోనే సినిమాలు చేయాలని ఫిక్స్ అయిపోయింది ఈ ముద్దుగుమ్మ. అలా ధనుష్ హీరోగా నటిస్తున్న 55వ సినిమాలో నటిస్తోంది. అలాగే హిందీలో కూడా ఒక సినిమాలో నటిస్తోంది. ఇకపోతే ప్రస్తుతం ధనుష్ కి జోడిగా నటిస్తున్న నేపథ్యంలో ఇందులో ఈమె పాత్ర ఎలా ఉంటుంది అనే కామెంట్లు వ్యక్తం అవ్వగా.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె తన కోరికను బయట పెట్టింది. బలమైన సెంటిమెంట్ సన్నివేశాలతో కూడిన మంచి కుటుంబ కథా చిత్రాలలో నటించాలనే ఆశను వ్యక్తం చేసింది. ముఖ్యంగా అలాంటి చిత్రాలు నటిగా తనలోని నటనను చూపిస్తాయని.. వైవిధ్య భరిత కథ చిత్రాలలోనూ నటించాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. ఇక ఆ చిత్రాలే తన కెరియర్ను ముందుకు తీసుకెళ్తాయని నమ్ముతున్నట్లు శ్రీ లీలా తెలిపింది. ఇకపోతే రష్మిక కూడా ఇలా వైవిధ్యమైన కథ చిత్రాలలో నటించి ప్రేక్షకులలో మంచి ఆదరణ సొంతం చేసుకుంది. ఇక అందుకే శ్రీ లీల కూడా ఇలాంటి పాత్రలే కావాలని కోరుకుంటుంది.







## ముంబై రాజగృహ వద్ద "బ్లూ ఆర్మీ" కరపత్రం ఆవిష్కరణ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 05:
ఉత్తర తెలంగాణ గడ్డ పై "బ్లూ ఆర్మీ" అనే బహుజన సైద్ధాంతిక, ఉద్యమ మిలిటెంట్ సంస్థ స్థాపన కానుంది. ఇదే నెల 15మే రోజున జగిత్యాల జిల్లా ఇబ్రాహీం పట్టణం మండలం వర్షాకొండ గ్రామంలో భావ్యంగా ఆవిర్భావం కానుంది. ఐతే అట్టి సంస్థ కరపత్రం తీసుకొని తెలంగాణ నుంచి ప్రఖ్యాత బహుజన గాయకులు నాయకులు గుజ్జరి ప్రకాశ్ ముంబైకి వచ్చారు. దాదర్లోని బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఐతిహాసిక నివాసమైన "రాజగృహ" సాక్షిగా కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఇందులో ముంబై బహజన మేధావి మూలనివాసి మాలజీ, జర్నలిస్ట్ గుర్రం నరేష్ మహరాజ్, గాయకులు భీంరత్న మాలజీ, ముంబై తెలుగు సేవ సంఘం అధ్యక్షులు సులం బాబూరావు చేతుల మీదుగా విడుదల జరిగింది. మొదట చైత్యభూమి సందర్శించుకొని "బ్లూ ఆర్మీ" ఉద్దేశం, లక్ష్య సాధన, జరపబోయే భావి కార్యక్రమాల గురించి చైత్యభూమి సాక్షిగా గుజ్జరి ప్రకాశ్ సవిస్తరంగా వివరించారు. ఇట్టి ఆవిర్భావ సభకు ముంబై నుంచి వేసవిలో గ్రామాలకు వెళ్లిన వలసజీవులు, వర్షాకొండ చుట్టూ ప్రక్కల జిల్లా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముంబై ప్రముఖులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.




## షాపూర్ లో జాయ్ మినిస్ట్రీస్ దైవ జ్ఞన సభలు

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) షాపూర్ లో జాయ్ మినిస్ట్రీస్ దైవ జ్ఞన సభలు మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మరియు సుభాష్ నగర్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి హాజరై ప్రసంగించారు. జాయ్ ఆధ్వర్యంలో జ్ఞాన సభలు నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు. మతసామరస్యంతో శాంతి సందేశం పేర్కొన్నారు. ఏసుప్రభు యొక్క ప్రవచనాలు ప్రజల జీవన విధానానికి దగ్గరగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో కరుణ్, శివాలయ నగర్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ సమ్మేళనం


ప్రజా కలం ప్రతినిధి మెదక్ రేగోడ్ మండల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం సమీపంలో ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి అతిథులుగా శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ స్వామి శ్రీమతి అనసూయ రెడ్డి డాక్టర్ గంగ కాశీనాథ్ విద్యావేత పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సాంప్రదాయాలను హిందూ సాంప్రదాయాలను పాటిస్తూ హిందువుగా నిలబడాలని ప్రతి పండగలు సాంప్రదాయాలతో నడుపుకుంటూ హిందువులుగా కనపడాలని సమయాన్నిబట్టి ప్రతి భక్తుడు దేవాలయాలను దర్శించుకోవాలని చెప్పారు మండలంలోని మండలంలోని ప్రజలు పాల్గొన్నారు.హిందూ ధర్మం విశిష్టతను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ స్వామీజీ బ్రహ్మం గారి మఠం సిద్దిపేట,దుర్గ వాహిని కర్ణాటక ఉత్తర ప్రాంత సంయోజిత, విదవేత సామాజిక వేత డాక్టర్ గంగా కాశినాథ్ తెలిపారు.రేగోడు శ్రీ శ్రీ శ్రీ విరబ్రేమ్మేంద్ర స్వామి ఆలయం వద్ద చేసిన హిందూ సమ్మేళనం నిర్వహించారు.హిందూ సమ్మేళనం నిర్వహణ యువకుల ఆధ్వర్యంలో జరిగిన సభలో స్వామి మాట్లాడారు. హిందువులంతా సంఘటితమైతే సమీప భవిష్యత్‌లో భారత్ విశ్వగురుస్థానంతో పూర్వవైభవాన్ని సంతరించుకోవడం ఖాయమన్నారు. రేగోడు లో హిందూ సమ్మేళనం సభ ద్వారా మరోసారి పౌరుల్లో ప్రేరణాశక్తిని రగిలించినట్లయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో హిందువులు యువకులు మహిళలు పాల్గొన్నారు.



# అక్రెడిటేషన్ కమిటీ నిర్ణయాలను నిలిపివేయండి

## -హైకోర్టులో టీడబ్ల్యూజేఎఫ్ పిటిషన్

హైదరాబాద్, మే 5 (ప్రజాకలం) :
మీడియా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్ర, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ లు చేసిన, చేయబోయే నిర్ణయాలను నిలిపివేయాలంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తెలంగాణ హైకోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర మీడియా అక్రెడిటేషన్ కమిటీ(ఎస్ ఎంఏసీ), జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ(డీ ఎంఏసీ)లలో తమ టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులకు అవకాశం కల్పించకుండా నిబంధనలకు విరుద్ధంగా కమిటీల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసి అక్రెడిటేషన్ కార్డులపై నిర్ణయాలు చేస్తున్నారని ఆయన పిటిషన్ లో పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 ప్రకారం కమిటీలో నాలుగు జర్నలిస్టు యూనియన్ లు/సంఘాల ప్రతినిధులు ఉండాలని, కానీ కేవలం మూడు యూనియన్ ల/సంఘాల ప్రతినిధులను మాత్రమే చేర్చి తమ యూనియన్ ప్రతినిధులను తీసుకోకుండా పెండింగ్ పెట్టి ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఈ పిటిషన్ లో ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్, మీడియా అకాడమీ ఛైర్మెన్ లతో పాటు 33 జిల్లాల ప్రజా సంబంధాల అధికారులు (డీపీఆర్వో)లను ప్రతివాదులుగా చేర్చారు. అక్రెడిటేషన్ కమిటీల జీవో 229 రద్దు చేయాలని హైకోర్టులో పిటీషన్



రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రెడిటేషన్ల జీవో 252 కి అనుబంధంగా రాష్ట్ర, జిల్లా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో ఆర్టీ 229 ను నిబంధనలకు విరుద్దంగా అమలు చేసినందున ఈ జీవోను రద్దు చేయాలంటూ హైకోర్టు లో మంగళవారం పిటిషన్ దాఖలైంది. టీడబ్ల్యూజేఎఫ్ సభ్యుడు, ఏవీఎన్ టీవీ కరస్పాండెంట్ నంబి పర్వతాలు అనే జర్నలిస్టు జీవో 229 అమలు తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో కేసు ఫైల్ చేశారు. అక్రెడిటేషన్ కమిటీలలో నాలుగు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఉండాలని జీవో 252లో పేర్కొనగా, జీవో ఆర్టీ 229 ద్వారా కేవలం మూడు సంఘాల ప్రతినిధులను మాత్రమే తీసుకున్నారని, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ప్రతినిధులను కమిటీల్లోకి తీసుకోకుండా కమిటీ నిర్ణయాలు చేయడం జీవో 252 కు విరుద్ధమని, అందుకని ఈ జీవో ఆర్టీ 229ను సస్పెండ్ చేయాలని హైకోర్టును కోరారు. ఈ పిటీషన్ లో కూడా ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్ ను, మీడియా అకాడమీ ఛైర్మన్,అన్ని జిల్లాల డీపీఆర్వోలను ప్రతివాదులుగా చేర్చారు.

# ఉన్న ఓట్ల తొలగించకుండా, దొంగ ఓట్లను చేర్చకుండా ప్రతి నాయకుడు, కార్యకర్త అప్రమత్తతతో పనిచేయాలి:ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఇంచార్జీ



ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఈనెల 11వ తేదీ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న రాజూవcial Intensive Revision (సర్) కార్యక్రమంపై బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధి గండిమైసమ్మలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) అవగాహన సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీవిప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై నియోజకవర్గానికి చెందిన అన్ని డివిజన్లలోని మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులకు సర్ కార్యక్రమ నిర్వహణ, జాగ్రత్తలు మరియు సభ్యత్వ నమోదు, నూతన కమిటీల ఏర్పాటుపై దిశానిర్దేశం చేశారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....

Special Intensive Revision (సర్)...

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 2002 సంవత్సరం జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్వహించనున్నారు.

2002 జనాభా లెక్కల ప్రకారం ఎంతమంది ఓటర్లు ఉన్నారు. వారి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి ప్రస్తుతం ఉన్న ఓట్లతో పాటు నూతన ఓటర్లను కూడా నమోదు చేయనున్నారు.

ఈ సర్ కార్యక్రమంలో ప్రతి బూత్ స్థాయి ఏజెంటు బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఓటరును కాపాడుకుంటూ ఓట్లను తొలగించకుండా అప్రమత్తంగా ఉండేలా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలి. అదేవిధంగా దొంగ ఓట్లు నమోదు కాకుండా నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తతో వ్యవహరించాలని కోరారు. సర్ కార్యక్రమ నిర్వహణపై త్వరలోనే డివిజన్ల వారీగా మరోమారు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.


సభ్యత్వ నమోదు కార్యక్రమం....

పార్టీకి కార్యకర్తలే బలమని, బిఆర్ఎస్ పార్టీ పట్ల రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం అనేది రానున్న రోజుల్లో చాలా క్రియాశీలకంగా వ్యవహరించే అంశమని, సభ్యత్వ నమోదులో పార్టీ పట్ల నాయకులకు ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలన్నారు.

త్వరలోనే నూతన కమిటీల ఏర్పాటు....

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించిన విధంగా రాష్ట్ర కమిటీ మినహా అన్నీ కమిటీలు రద్దయ్యాయని, త్వరలోనే పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ప్రతీ నాయకుడు, కార్యకర్తకు సముచిత స్థానం కల్పించేలా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.

ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్/ డివిజన్/ వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, యువజన విభాగం నాయకులు – సభ్యులు, పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు – సభ్యులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, శరగడం నర్సింగరావు కి "శ్రామిక శక్తి అవార్డు"

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగరావు కి "శ్రామిక శక్తి అవార్డు" లభించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ ఆర్.ప్రకాష్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హనుమంత్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రమశక్తి అవార్డు వచ్చిన సందర్భంగా శరగడం నర్సింగరావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హనుమంత్ రెడ్డి ఆయనకు శాలువా కప్పి సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని వివరించారు. ఈ అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందని సూచించారు. నర్సింగరావు మాట్లాడుతూ... కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడతానని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో వేములవాడ

- ఏకగ్రీవంగా ముగిసిన కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలు
- విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో ఎంపిక..నూతన సభ్యులకు ఘన సత్కారం

వేములవాడ, 05 (ప్రజా కలం ప్రతినిధి): వేములవాడ మున్సిపాలిటీలో కో–ఆప్షన్ సభ్యుల ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, ఏకగ్రీవంగా ముగిసింది. నాలుగు స్థానాలకు నిర్వహించిన ఎన్నికల్లో కట్కూరి శ్రీనివాస్, ఫీర్ మహమ్మద్, దుర్గం విజయ పర్శరాము, తుమ్మ జ్యోతి ఇన్నారెడ్డిలను సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికలు ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తికావడంతో నూతన సభ్యులను ఆయన అభినందించారు. పట్టణ అభివృద్ధిలో కో–ఆప్షన్ సభ్యుల పాత్ర కీలకమని, ప్రజా సమస్యల పరిష్కారంలో వారు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఎన్నికల అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు కలిసి నూతన సభ్యులకు ఘనంగా సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ వేములవాడ అభివృద్ధి బాటలో ఈ ఎన్నికలు ఒక కీలక మైలురాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తికావడం సంతోషకరమన్నారు. మున్సిపల్ పాలకవర్గం తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉంటుందని తెలిపారు. నూతన సభ్యులు తమ అనుభవం, సూచనలను పాలకవర్గంతో పంచుకోవాలని, వాటిని పరిగణనలోకి తీసుకుని పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందని, రాబోయే రోజుల్లో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ వార్డుల ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దళిత క్రిస్టియన్ల హక్కులపై సుప్రీంకోర్టు తీర్పును తీవ్రంగా ఖండించిన పాస్టర్ల అసోసియేషన్

## ఉద్యమ కార్యాచరణకు మద్దతు ప్రకటించిన నాయకులు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో సయ్యద్ అలీ (ప్రజాకలం ప్రతినిధి). వేములవాడ, మే 05 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండల కేంద్రంలోని సత్యపాల్ ఫెయిత్ ప్రేయర్ హౌస్‌లో వేములవాడ నియోజకవర్గ క్రిస్టియన్ పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొలుమల్లు జీవన్ (ఇండియా) హాజరై మాట్లాడుతూ దళిత క్రిస్టియన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తీవ్రంగా ఖండించారు. 1950లో జారీ చేసిన రాష్ట్రపతి ఆర్డర్ ఆధారంగా ఇచ్చిన తీర్పు పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాగే ఈ నెల 12న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరగనున్న దళిత క్రైస్తవుల సన్నాహక సదస్సుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు రానున్న నేపథ్యంలో, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వేములవాడ నియోజకవర్గ పాస్టర్లు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ సుంకే జోసెఫ్ పాల్, వేములవాడ మండల అధ్యక్షుడు పసుల ప్రసాద్, ఉపాధ్యక్షుడు గోగులకొండ అహరోన్, ప్రధాన కార్యదర్శి నేదూరి ఏసుపాల్, సహాయ కార్యదర్శి బైరి క్రీస్తు దాసు, కోశాధికారి తంగేళ్ల సత్యపాల్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు చిట్యాల రాజు, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు దొబ్బల ఏసుదాసు, సభ్యులు తాళ్లపల్లి ఇరిమియా, జే. ప్రసంగి, లోసారి ప్రసాద్, దొబ్బల మోజేష్ పాస్టర్ (ఎంఆర్పీఎస్), సముద్రాల డేవిడ్ రాజ్, ఎలగందుల బిక్షపతి మాదిగ (ఎంఆర్పీఎస్ జిల్లా కన్వీనర్) తదితరులు పాల్గొన్నారు.






# బీసీ కాస్ట్ సెన్సస్‌పై కేంద్రానికి విహెచ్ అల్టిమేటం

హైదరాబాద్, మే 5 (ప్రజాకలం) :

ప్రభుత్వం సలహాదారు వి. హనుమంతరావు కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ కాస్ట్ సెన్సస్ అంశంలో స్పష్టమైన హామీ ఇవ్వకపోతే ఈ నెల 9వ తేదీ నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ప్రకటించారు. బీసీల హక్కుల విషయంలో కేంద్రం తీరును నిరసిస్తూ దీక్ష కొనసాగిస్తానని తెలిపారు.

8వ తేదీ లోపు కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వాలని, అనంతరం 10వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు రావాలని సూచించారు. బీసీ అని చెప్పుకునే మోదీ బీసీలపై వివక్ష చూపడం ఎందుకని ప్రశ్నించారు.

ఓసీ వర్గానికి చెందిన రాహుల్ గాంధీ తెలంగాణలో బీసీ కాస్ట్ సెన్సస్ నిర్వహించారని గుర్తుచేశారు. మోదీ హయాంలో ధరలు పెరిగి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.

బీసీ కాస్ట్ సెన్సస్‌పై కేంద్రం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని విహెచ్ డిమాండ్ చేశారు.





# ప్రజలే చరిత్ర నిర్మాతలు

## - డబ్బు, అధికారం శాశ్వతం కాదు

## - ఎంపీ ఈటల రాజేందర్

గజ్వేల్:05 మే 2026 (ప్రజా కలం ప్రతినిధి)

మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు గజ్వేల్‌లో మంగళవారం రోజు విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశంలోని రాజకీయ పార్టీలకు,నాయకులకు ఒక పెద్ద కనువిప్పు అని,డబ్బులు ఇస్తే తప్ప గెలవలేం అనే ఈ కలియుగంలో ఒక సామాన్య డ్రైవర్ కొడుకు జయకేతనం ఎగురవేయడం గొప్ప విషయం అన్నారు. 1983లో ఎన్టీ రామారావు ప్రభంజనాన్ని చూశాం, మళ్ళీ ఇప్పుడు తమిళనాడు ప్రజలు డబ్బు, అధికారాన్ని ఎదిరించి సామాన్యుడిని గెలిపించి 'ప్రజలే చరిత్ర నిర్మాతలు' అని,ధర్మాన్ని, శ్రమను నమ్ముకున్న వారే గెలుస్తారని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు.ప్రజా పాలన ఎలా ఉండాలో తెలుసుకోవడానికి 32 ఏళ్లుగా ఒకే పార్టీని ఆదరిస్తున్న గుజరాత్ రాష్ట్రమే ఉదాహరణ అని,బెంగాల్‌లో కూడా నియంతృత్వ ధోరణి సాగదని ప్రజలు నిరూపించారని తెలిపారు. పదవిలోకి వచ్చిన రెండేళ్లకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రభుత్వంతో పనులు కావని ప్రజలు కోర్టులకు వెళ్లే పరిస్థితి దాపురించింది అన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ అహంకారం చూసే ప్రజలు ఆయన్ని ఓడించారని,ట్రయాంగిల్ కాంటెస్ట్ వల్ల మాత్రమే కొన్ని చోట్ల బీఆర్ఎస్ గెలిచిందని గుర్తు చేశారు.సుమారు యాభై ఏళ్లుగా బీజేపీ కార్యకర్తలు ఎదురుచూస్తున్న శుభతరుణం ఆసన్నమైందని అన్నారు.దేశ భద్రత, సమగ్రత కోసం ప్రజలు ఆలోచిస్తున్నారు. మన తెలంగాణ ప్రజల వేదన తీర్చడానికి, మనందరినీ ఆశీర్వదించడానికి ప్రధాని మోదీ వస్తున్నారు.మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే సభకు ప్రతి కార్యకర్త, సామాన్య ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, సీనియర్ నాయకులు కప్పర ప్రసాద్,గాడిపల్లి భాస్కర్, శ్రీనివాస్,సింగం సత్తన్న, రామ్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి, నందన్ గౌడ్, మల్లేష్, అశోక్ యాదవ్, సత్యనారాయణ, అశోక్ గౌడ్, ఐలయ్య యాదవ్,సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎవరి జనాభా ఎంత ఉంటే..

# అంత వాటా కావాలి

## - నిజామాబాద్ గడ్డపై విశారదన్ మహారాజ్ భారీ గర్జన"




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)మే 05:

తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మత మైనారిటీలు 93% పైగా ఉన్నారు.. జనాభాపరంగా ఇంత పెద్దగా సంఖ్యలో ఈ వర్గాలకు రాజ్యంలో, సంపదలో, భూమిలో, ఎలాంటి వాటా లేకుండా కేవలం అగ్రకుల ఆధిపత్య వర్గాలకు సేవ చేసే బానిసలుగా, మట్టి మనుషులుగా వారి జీవితాన్ని మొత్తం అగ్రకులాలకు అర్పితం చేస్తూ చిన్నచిన్న జీవితాలు జీవిస్తూ వారి జీవితమేంటో వారికి తెలియకుండానే వారి జీవితాన్ని ముగిస్తా ఉన్నారు. కానీ భారత రాజ్యాంగం చెప్పినట్టుగా ఎవరి కుల జనాభా ఎంత ఉన్నదో వారికంతా వాటా కావాలి అంతే ఆత్మగౌరవంతో బతకాలి అనే రాజ్యాంగ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్.. విశారదన్ మహరాజ్ గారి నాయకత్వంలో పెద్ద పోరాటం నడుస్తోంది అందులో భాగంగా మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు డీఎస్పీ ఆధ్వర్యంలో ఎవరి కులం ఎంతో వారికంత వాటా అని నినాదంతో భారీ బహిరంగ సభను కలెక్టర్ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది..ఈ సభలో ముఖ్య అతిథులుగా డాక్టర్ విశారదన్ మహరాజ్ హాజరై నిజామాబాద్ జిల్లాలో వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు పది శాతం లేని రెడ్డి, కమ్మల చేతిలో నిజామాబాద్ బందీ అయిందని వారి చేతుల్లోనే భూమి, రాజ్యం, సంపద ఉందని.. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలంతా చైతన్యంతో బతుకుతూ వారి వాటా కోసం పోరాటం చేయాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది.. మొన్నటి ప్రభుత్వం జనాభా లెక్కలు ప్రకారం నిజామాబాద్ జిల్లాలో అగ్రకులాలైన రెడ్డి, కమ్మలు ఏడు శాతం లేరు.. కానీ మొత్తం సంపద,రాజ్యం, భూమి వాళ్ళ చేతుల్లోనే పెట్టుకొని నోట్లో మట్టి కొట్టడం జరుగుతుంది. దీన్ని ప్రజలందరూ తిప్పి కొట్టాలని పిలుపునివ్వడం జరిగింది.. ఈ జిల్లా సభ స్ఫూర్తితో రాష్ట్రంలో అన్ని జిల్లాలో ఇదే స్థాయిలో సభలు నిర్వహించడం కోసం కచ్చితంగా మున్ముందు పెద్ద పెద్ద పోరాటాలు ఉంటాయని తెలపడం జరిగింది.. ఈ సభలో అతిథులుగా పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ నాగం కుమారస్వామి, బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాసాల వినోద్ యాదవ్,రీజినల్ ఇన్చార్జిలు సుమన్, జిల్లా నాయకులు ప్రేమ్, మహిపాల్ అన్ని జిల్లాల జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రతినిధులు.. జిల్లాలో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ వేలాది మంది ప్రజానీకం పాల్గొన్నారు...

# అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## -మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం.

## - దివ్యాంగులకు ఉచిత స్కూటీలు -- అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

## - ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో కీలక అడుగు

సంగారెడ్డి, ప్రతినిధి మే 05:( ప్రజా కలం):

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జోగిపేట- ఆందోల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, ఆయాలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కనబడితే ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. అదేవిధంగా, అంగన్వాడీ టీచర్లు, ఆయాల ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో మంత్రి 10 మంది దివ్యాంగులకు ఉచిత స్కూటీలు, 286



మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, దివ్యాంగులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com